Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 67 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 27 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

**రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి**

**ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు**

**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు**

అమరావతి: రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని
తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్‌-ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్‌ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు.






## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

**హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలు-శిక్ష**

2లో..



2లో..

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్




2లో..

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

**ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్**

**28లోపు ముసాయిదా జాబితా ప్రకటన**




2లో..

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం**



2లో..

## తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం

- ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోదీ

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి**



విశాఖపట్నం: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాలంటే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలో పలు చోట్ల ఇప్పటికే వర్షాలు కురుస్తుండటంతో హోం మంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు
అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా
అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

**ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత**



హైదరాబాద్: జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు



హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే

తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మధ్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి..

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.




## తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం

గాంధీనగర్: భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తోషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.



## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష




నల్గొండ: బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటఎ దుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.పదేండ్ల పాటు- సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రం ను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి

జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల



కరీంనగర్:కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు

జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## గణపతి సర్వశక్తులకు అధిపతి అందుకే ఆయనకు తొలిపూజ

కాణిపాకం: గణపతి సర్వవిద్యాధి దేవతగా, వేదకాలం నుండి ఆరాధనలందుకుంటున్న దైవం, వేదాలలో స్తుతించబడి, గణాలకు అధిపతియై, శబ్దాలకు రాజుగా, ప్రణవ స్వరూపుడై శబ్దబ్రహ్మగా జ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు.సృష్టి ఆదిలో దేవతా గణాల ప్రారంభం కంటే ముందే గణనాథునితో సృష్టి ప్రారంభించినట్లు వినాయక పురాణం తదితర పురాణాలు మనకి సూచిస్తున్నాయి. సృష్టి ప్రారంభానికి ముందు ఒకప్పుడు అమ్మవారు రాక్షసులతో యుద్ధం చేస్తున్నది. ఇంకా మనుషులే పుట్టకముందు అన్నమాట. అమ్మవారు పరమేశ్వరుణ్ణి తలచుకొన్నది. ఆయన అక్కడ ఉన్నారు. వారి చూపులు కలసినవి. ఆ చూపుల కలయికకి విఘ్నేశ్వరుడు పుట్టాడు. అంతటి పూర్వుడాయన. ఆయన పేరు మహాగణపతి. ఆ

మహాగణపతి అవతారాలనే ఇప్పుడు మనం ప్రతి కల్పంలోనూ పూజిస్తున్నాం. సమస్త మంత్రాలలోను శక్తికి కారణాలైన బీజాక్షరాలన్నింటిలోకి ముందుగా ఉచ్చరించేదే 'ఓంకారం' అందుచేత ఈ గణపతిని ఓంకార స్వరూపుడిగా వర్ణించారు. విఘ్ననిర్మూలనకై అవతరించి మంగళ స్వరూపుడై సకల మానవాళికి ఆరాధ్యమూర్తియై నిలిచాడు. మహాశక్తి అయిన పార్వతీదేవికి 'ద్వారపాలకుడుగా'గణపతిని పెట్టినట్టు మన పురాణగాథ, దీనిలో అంతరార్థం ఏమిటంటే? మూలాధారంలో కుండలినీశక్తి యోగనిద్రలో ఉంటుంది అని, ఈ కుండలిని శక్తియే మహాశక్తి .అ మూలాధారంలో కుండలిని శక్తిని మేల్కొలపడానికి ప్రవేశించే ద్వారం వద్దనే గణపతి కావలిగా ఉన్నాడు. అంటే గణపతి బీజాక్షరంతో మూలాధారాన్ని చైతన్యవంతం చేస్తే శక్తిని మేల్కొల్పటం సాధ్యపడు తుంది. భక్తులకు సకల శుభాలను చేకూర్చే వినాయకుడు తాను భక్తుల పాలిట కల్పతరువు అని సూచించకనే సూచిస్తూ ఉంటాడు! ఆయన భంగిమలను కాస్త గమనిస్తే అవుననే అనిపిస్తుంది. చాలా ప్రతిమలలో వినాయకుడు తన ఎడమ కాలుని ముడుచుకుని, కుడిపాదాన్ని కిందకి ఉంచి కనిపిస్తాడు. దీనినే యోగ శాస్త్రంలో లలితాసనం అంటారు. సాక్షాత్తూ జ్ఞానానికి ప్రతిబింబమైన లలితాదేవి కూడా ఈ ఆసనంలోనే కనిపిస్తుంది. భారతీయ ప్రతిమలలో ఇది కాస్త అరుదైనప్పటికీ, బౌద్ధానికి సంబంధించిన ఎన్నో శిల్పాలు ఈ ఆసనాన్ని సూచిస్తుంటాయి. ఒక పక్క ప్రశాంతంగా ఉంటూనే అవసరమైనప్పుడు ఎలాంటి కార్యాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే తత్వానికి ఈ ఆసనాన్ని ప్రతీకగా భావిస్తారు.

## భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

యాదగిరిగుట్ట: ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్ధి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాతకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం

చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు.

## ప్రకృతి ప్రేమే...వినాయక పూజ !



భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శు క్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల

ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది.ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# గ్లోబల్ జీనియస్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న డీఈఓ ను తొలగించాలి. PDSU రాష్ట్ర కార్యదర్శి రాజేష్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. గోనెగండ్ల ఆగస్టు 26 మంగళవారం జిల్లాలో సిమెంట్ రేకుల సెడ్లు లో నిర్వహిస్తూ ఏంటివంటి అనుమతులు లేకుండా నడుపున్న గ్లోబల్ జీనియస్ ప్రైవేట్ స్కూల్లు పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, జిల్లా నాయకులు వంశీ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా గారిని కోరారు. అనంతరం ప్రజావేదిక లో వినతిపత్రం ఇచ్చి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గ్లోబల్ జీనియస్ ప్రైవేట్ స్కూల్లో దేవనకొండ, గోనెగండ్ల, గూడూరు, బెలగల్, నందవరం, మంత్రాలయం అనేక చోట్ల ఎటువంటి అనుమతులు తీసుకోకుండా సిమెంట్ రేకుల సెడ్లులో తరగతులు నిర్విస్తున్నారు ఆ సిమెంట్ షెడ్లు విద్యార్థులు మీద పడితే ఎవరు బాధ్యత తీసుకుంటారు అన్నారు ఈ విద్యాసంస్థలు భవనం కాకుండా సెడ్లు లో నిర్వహిస్తూ ఫీజులు మాత్రం విచ్చల విడిగా వసూలు చేస్తున్నారు కేవలం ధనార్జన ధ్యేయం గా పాఠశాల నడుపుతున్నారు గోనెగండ్ల లో అయితే ఏకంగా పెట్రోల్ బంకు పక్కనే నడుపుతున్నారు ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అన్నారు అలాగే అక్కడే ప్రభుత్వ అనుమతి పొందకుండా రెసిడెన్షల్ హాస్టల్ ను ఏర్పాటు చేసుకోనీ విద్యార్థులు నుండి నెలకు 4000 చొప్పున వసూలు చేస్తున్నారు. అలాగే గూడూరు,బెలగల్ అయితే ఏకంగా ప్రైమరీ సెక్షన్ అనుమతి తీసుకొని హయ్యర్ సెక్షన్ తరగతులు నిర్వహి స్తున్నారు ఇది ప్రభుత్వ నిబంధనలు విరుద్ధం అలాగే దేవనకొండలో అయితే విద్యాశాఖ అనుమతి తీసుకోకుండా తరగతులు నిర్విస్తున్నారు. ఈ విద్యాసంస్థలో టీచర్లు బీఈడీ , టీటీసీ చేసిన వారితో కాకుండా ఇంటర్,డిగ్రీ చదివిన వారితో తరగతులు

చేపిస్తున్నారు అలాగే విద్యార్థులను అనుమతి లేని కార్లు లో సంఖ్య మించి త్రిపుతున్నారు. ఈ విద్యా సంస్థల యాజమాన్యం ఇచ్చే ముడుపులు తీసుకొని విద్యా శాఖ అధికారి డీఈఓ శామ్యూల్ పాల్ చూసి చూడనట్లుగా ఉంటున్నారు కావునా దీనిపై ఉన్నత స్థాయిలో కమిటీ వేసి తగు చర్యలు తీసుకొని ఈ పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు లేని యెడల ఆందోళన చేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు రాజు, విజయ్, అఖిల్,తదితరులు పాల్గొన్నారు

# హాలహర్వి గ్రామ వైసీపీ నాయకులు దేవపాల్ మృతి పట్ల కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి సంతాపం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







ఎమ్మిగనూరు ఆగస్టు 26 మంగళవారం నందవరం మండలంలోని హాలహర్వి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు శాంతిరాజు గారి అన్నగారు,వైసీపీ నాయకులు దేవపాల్ అనారోగ్యంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే హాలహర్వి మాజీ సర్పంచ్,మండల వైసీపీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి గ్రామానికి వెళ్లి దేవపాల్ గారి పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళు లు అర్పించారు. తరువాత ఆయన, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంతి రాజు గారితో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుఃఖసమయంలో తాము, వైసీపీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతేకాక మట్టి ఖర్చుల కోసం రూ.10,000/- నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మప్ప,బజారి,జయరాజు, జయ్యన్న, కౌలుట్లయ్య,ప్రతాప్, హనుకు, ఆనంద్, హెప్రియా, వెంకటస్వామి, దస్తగిరి తదితర గ్రామ నాయకులు పాల్గొని దేవపాల్ కుటుంబానికి సంతాపం తెలిపారు.

# విజేతలైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో సత్తా చాటాలి.






**తగుప్రణాళికలు రచించుకుని రాష్టానికి, దేశానికి పేరు తీసుకురావాలి. జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్.**

**తిరుపతి , ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 26 :**

జోనల్ పోటీల్లో విజేతలైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని, విజేతలుగా నిలిచి తమ సత్తా చాటాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఎస్.వి.ఆర్ట్స్ కళాశాల లోని,శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్,ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్షిప్ కప్ " ముగింపు వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలో ఛాలెంజ్ గా తీసుకుని తిరుపతి పట్టణంలో ఈనెల 24 తేదీ నుండి 26 తేదీ వరకు మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు ఒలంపిక్, కామన్వెల్త్ నేషనల్ గేమ్స్ లలో పాల్గొని దేశం గర్వించేలా పథకాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు. అందుకు తగ్గ విధంగా క్రీడాకారులు శ్రమించి తగు ప్రణాళికలు రచించుకొని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని ప్రవేశపెట్టి క్రీడాకారులనుప్రోత్సహిస్తోందన్నారు. ఆర్చరీ,అథ్లెటిక్స్,బ్యాడ్మింటన్ బాస్కెట్బాల్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ ,కోకో, వాలీబాల్,వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ఇక్కడ నిర్వహించడం జరిగిందన్నారు .ఈ పోటీలలో రాష్ట్రంలోని అన్ని జోన్ల నుండి మంచి టాలెంట్ ఉన్న క్రీడాకారులు,క్రీడాకారిణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు .వారందరికీ కూడా స్థానిక ఎస్వీ మరియు మహిళా యూనివర్సిటీలలో వసతిసౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ మూడు రోజులపాటు అధికారులందరూ క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా, భోజన వసతి సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. ఏదైనా చిన్నపాటి లోటుపాట్లు ఉంటే సహృదయంతో మన్నించాలన్నారు. ఈనెల 24వ తేదీన రాష్ట్ర క్రీడా రవాణా శాఖ మంత్రి ,శాప్ ఛైర్మన్ లు అట్టహాసంగా ఈ పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. వారందరి సహకారంతో ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర,జిల్లా స్థాయి క్రీడా ప్రాధికార సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ పోటీలు విజయవంతం కావడానికి,క్రీడా సంస్థ అధికారులు, కోచ్ లు, పీడీలు, పీఈటీ లు,ఇతర సహాయక సిబ్బంది, వివిధ అసోసియేషన్లు ఎంతో శ్రమించారన్నారు. ఇందుకు వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తిరుపతిలో మరింత పెద్ద స్థాయిలో క్రీడలు నిర్వహించుకునే అవకాశం ఈ పోటీల ద్వారా నిరూపితమైందన్నారు .ఈ సందర్భంగా పై 10 క్రీడలలో గెలుపొందిన వివిధ జోన్లకు చెందిన క్రీడాకారులు, క్రీడాకారిణులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ ..వివిధ జోన్ల నుండి అమరావతి చాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు తిరుపతికి విచ్చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ క్రీడాకారులందరూ జాతీయ క్రీడలలో సైతం పాల్గొని తమ సత్తా చాటాలని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర శాప్ డైరెక్టర్ మరియు క్రీడాకారిణి రజిని మాట్లాడుతూ ..రాష్ట్రస్థాయిలో తొలిసారిగా అతి తక్కువ సమయంలో ఇలాంటి టోర్నమెంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జిల్లా, జోన్ ,రాష్ట్రస్థాయిల నుండి ఎంతోమంది క్రీడాకారులు పాల్గొనడం ,అందుకు తిరుపతి వేదిక కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్లను కూడా వారికి కల్పిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశ్యమన్నారు. యువ క్రీడాకారులకు మంచి అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, దాన్ని అందిపుచ్చుకుని మరింతగా రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ సంతోష్,శాప్ అధికారి కోటేశ్వరరావు ,తిరుపతి జిల్లా డిఎస్డివో శశిధర్,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్ల మండలంలో ఉన్నటువంటి z.p.h.s హై స్కూల్ వంట ఏజెన్సీ నీ తొలగించాలి. పిడిఎస్యు డిమాండ్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



: గోనెగండ్ల ఆగస్టు 26 మంగళవారం మండలంలో ఉన్నటువంటి z. p.h.s హై స్కూల్ లో విద్యార్థి సంఘం నాయకులు, %ూణూఖ% నరేంద్ర గౌడ్, %దీూఖీ% సుధాకర్ యాదవ్, మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం పథకం లో భాగంగా మెనూ ప్రకారం గా పాటించడం లేదని, గురువారం రోజున మెనూ ప్రకారంగా చుస్తే,నిమ్మకాయ రైస్ లేదా చింతపండు పులిహోర రైస్ లేదా పులగం పల్లిలా చెట్నీ చేయాలి కానీ ఇక్కడ మాత్రం కలర్ రైస్ మాదిరిగా చేసి,నిమ్మకాయలు కూడా వాడకుండా, చెట్నీ చేయకుండా పల్లీలు వాడకుండా, టమాటో రసం తో సరిపెట్టి వడ్డీస్తున్నారు. చాలా మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం లో నాణ్యత లేక తినలేక ఇంటి దగ్గర నుండి కారియర్ లు తెచ్చుకొని తింటునరన్నారు. ఈ విషయం పై వంట చేసేవాళ్లకు, వంట ఏజెన్సీ కీ ఎన్ని సార్లు చెప్పిన వంట లో మాత్రం ఏ మార్పు రావడం లేదని వారు మండిపడ్డారు. కావున అధికారులు వీరి పై చర్యలు తీసుకోని, మెనూ

పాటించేలా చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో, బడేసావలి, రఘు, ఇలియాస్, శరత్, రాఘవ ,పాల్గొన్నారు.

# శ్రీ బొత్స సత్యనారాయణ గారిని కలిసిన శ్రీ బుట్టా ప్రతుల్ విజయవాడలో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు ఆగస్టు 26 మంగళవారం శాసనమండలి ప్రతిపక్ష నాయకులు, మాజీ మంత్రివర్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలపరిచే చర్యలు, ప్రజా సమస్యలు, యువతలో చైతన్యంపై చర్చించారు.

# కర్నూలు సోమిశెట్టి తనీష్ కన్వెన్షన్‌లో జరిగిన. సమావేశం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




కర్నూలు ఆగస్టు 26 మంగళవారం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా పార్లమెంట్ మెయిన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ నియామక ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా త్రిసభ్య కమిటీ సభ్యులు శ్రీ నక్క ఆనందబాబు హిందూపురం ఎంపీ శ్రీ బి.కె. పార్థసారథి, మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహాయ వ్యవసాయ సంచలాకులు




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ట్రేడర్స్, ఎమ్మిగనూరు నందు శ్రీ మహమ్మద్ ఖాద్రి, సహాయ వ్యవసాయ సంచలాకులు , ఎమ్మిగనూరు మరియు శివ శంకర్ మండల వ్యవసాయ అధికారి తనిఖీలు నిర్వహించారు ఎమ్మిగనూరు ఆగస్టు 26 మంగళవారం ఏ డి ఏ మరియు వ్యవసాయ అధికారిలు వారు ఇన్స్పెక్షన్ చేయగా నందవరం రైతులు మీద బిల్లులు వేసి కర్ణాటక సరిహద్దుకు ఎరువులు తరలించడం జరిగింది, దీనిలో భాగంగా మొత్తం 3 మెట్రిక్ టన్నులు (63 బస్తాలు) మొత్తం విలువ రూ.53275/- స్టాక్ మొత్తం సీజ్ చేసి 6A కేసు ఫైల్ చేయడం జరిగింది ఇందు వెంట AEO నరసింహుడు పాల్గొన్నారు.మదిరేపల్లి శివశంకర్.మండలం వ్యవసాయ అధికారి. ఎమ్మిగనూరు.

# పూర్ణాహుతితో ముగిసిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి**



,ఆగస్టు 26 ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు మంగళవారం ఉదయం మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా స్వామివారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చతుష్టార్చన, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, పవిత్ర వితరణతో పవిత్రోత్సవాలు ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం జరుగనుంది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత వినాయకుడిని పూజిద్దాం.

**నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 26.**



పర్యావరణ హితమైన మట్టి, పత్రి తదితరాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని ఏజీఎస్ కళాశాల ప్రాంగణంలో వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు తయారీపై స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని చిట్టి చేతులతో చేసిన మట్టి విగ్రహాలను పరిశీలించి, పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎంతో చక్కగా భక్తితో మట్టి విగ్రహాలు తయారు చేయడం ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. ఇలాంటి పోటీలు పిల్లల్లో భక్తితో పాటు, సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపకరిస్తుందని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినాయక సాగర్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అందరూ అధికారులు సూచించిన మార్గంలో వెళ్లి నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ పోటీలో సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొని, చిట్టి చేతులతో మట్టి విగ్రహాలు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు, బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# టీటీడీకి స్కానర్ విరాళం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 26.**



తిరుపతి రీజనల్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు టిటిడికి రూ.61.72 లక్షల విలువ గల స్మిత్ డిటెక్షన్ హై స్కాన్ విరాళంగా అందించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో మంగళవారం ఐఓబి డైరెక్టర్ శ్రీ చంద్రారెడ్డి, రీజనల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ ఝా రూ. 61.72 లక్షల మంజూరు కాపీని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావుకు అందించారు. తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలో గల ఉగ్రహణం నుండి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీలో వినియోగించే ముడి సరుకులను శ్రీవారి పోటుకు పంపించే ముందు తనిఖీ చేసేందుకు ఈ స్కానర్ ను వినియోగించనున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల ఐఓబి మేనేజర్ శ్రీ మహేష్ బాబు, మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషన్ అల్ సొసైటీ ఆధ్వర్యంలో మదర్ తెరిసా 115 వ జయంతి ఘనంగా నిర్వహించారు




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఆగస్టు 26 మంగళవారం పట్టణము నందు

మదర్ తెరిసా చిత్రపటానికి మల్లెల గ్రూప్ అధినేత డా,, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు పూలే అంబేడ్కర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, డా,, కామళే గణేష్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు, అధ్యక్షురాలు ప్రతిభ భారతి బీసీ రామచంద్ర పూలమాలలు వేసి నివాలులు అర్పించారు ఆశ్రమంలో పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి వారు మాట్లాడుతూ భారతరత్న మదర్ థెరీసా జననం ఆగష్టు 26, 1910 అగ్నీస్ గోక్షా బొజాక్షు సెప్టెంబర్ 5, 1997 జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని భారతదేశంలోని కలకత్తాలో 1950 లో స్థాపించింది 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసింది 87 సంవత్సరాల తన చేసిన సేవలు చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది కార్యకర్తలు, తనలాంటి సేవ చేసే 5000 మందిని సభ్యులుగా కార్యకర్తలు చేయగలిగిందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న రాష్ట్ర ఈసీ నెంబర్ కె. నాగరాజు జే. యువరాజు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా మహిళా అధ్యక్షురాలు సి సునీత యు లక్ష్మన్న దేవనకొండ మండలం అధ్యక్షుడు సమేల్ పిల్లల తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా జీ.రంగన్న ఎన్నిక పట్ల హర్షం: సిపిఐ

**ఒంగోలులో ఈనెల 23 నుండి 25 తేది వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల్లో**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 26 మంగళవారం పట్టణ కార్యదర్శి జి రంగన్నను సిపిఐ రాష్ట్ర సమితికి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగిందని పట్టణ సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు సమీవుల్లా,విజయేంద్ర, తిమ్మా గురుడు,వీరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి రంగన్న విద్యార్థి రంగంలో పట్టణ నుండి జాతీయస్థాయి వరకు ఎదిగి అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించడం జరిగిందని, 2022లో సంవత్సరంలో విద్యార్థి ఉద్యమానికి స్వస్తిపలికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ టౌన్ సెక్రటరీగా ఎన్నికై పట్టణ ప్రజా సమస్యలపై రాజులేని పోరాటాల కొనసాగిస్తున్నారని వారు తెలిపారు.

మరో పక్క పార్టీ ప్రజాసంఘాలను బలోపేతం చేస్తూ,నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కరణ దేయంగా ముందుకెళుతున్న విధానాన్ని రాష్ట్ర నాయకత్వం గుర్తించి రాష్ట్ర సమితికి ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు.భవిష్యత్తులో జి రంగన్న అంచలంచెలుగా ఎదిగి ఎమ్మినూరు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని సందర్భంగా వారు కొనియాడారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం : ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 26:**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరమని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. మిడుతూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన మాదిరెడ్డి వెంకటరమణారెడ్డి కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన రూ 1,16,160/-రూపాయల మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే ఆ కుటుంబం మొత్తం కలత చెందుతుందని తెలిపారు.మీ కుటుంబాలకు కష్టం వచ్చినప్పుడు పెద్ద కొడుకులా ఉంటూ ఆదుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనాడు మాట ఇచ్చారని గుర్తు చేశారు.ఆ మాటను నేడు నిలబెట్టుతున్నాడని తెలిపారు.అందులో భాగంగానే అనారోగ్యం పాలైన వారికి ఆస్పత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హత పేరుతో దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల నేతల తీవ్ర విమర్శలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 26 మంగళవారం పట్టణంలోని శిల్పా ఎస్టేట్లో, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి గారి నివాసంలో నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే శివారెడ్డి, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి. మండల సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వరెడ్డి గార్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనర్హత పేరుతో దివ్యాంగుల పింఛన్ల తొలగింపును ప్రారంభించిందని తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా నోటీసులు జారీ చేయడం, ఈ నెల 27 నాటికి తొలగింపుల ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టడం ప్రభుత్వ విధానం అని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 55,861 మంది దివ్యాంగులు పింఛన్లు పొందుతున్నారని, వీరిలో 48,032 మంది రీ వెరిఫికేషన్ ప్రక్రియలో హాజరయ్యారని తెలిపారు. వీరిలో 25%-%30 శాతానికి పింఛన్లు తొలగించబడే అవకాశం ఉందని, దాంతో 10,000 పైగా పింఛన్లు రద్దు అయ్యే పరిస్థితి ఏర్పడిందని అధికార వర్గాలు వెల్లడించాయి.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల ప్రకారం, ఎన్నికలకు ముందు పింఛన్లను రూ.3,000 నుంచి రూ.6,000 వరకు పెంచుతామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వేలల్లో పింఛన్లను తొలగించడం ద్వారా దివ్యాంగుల జీవితాలతో ఆటలాట చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రతినెలా కొన్ని పింఛన్లను తొలగిస్తూ, రీ వెరిఫికేషన్ ముసుగులో వేలాది పింఛన్లను రద్దు చేస్తోందని తెలిపారు.ప్రతి దివ్యాంగి పింఛను రూ.6,000 పొందడానికి కనీసం 40 శాతం వికలత్వం ఉండాలి. రీ వెరిఫికేషన్లో 40 శాతంలోపు ఉంటే పింఛను రద్దు అవుతుంది. వయసు 60 పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లు రూ.4,000 మాత్రమే ఇవ్వబడతాయి. బెడ్ లేదా వీల్ చైర్ పరిమితమై 85 శాతం కంటే ఎక్కువ వికలత్వం ఉన్నవారికి నెలకు రూ.15,000 పింఛన్లు యథావిధిగా కొనసాగుతాయి.నందవరం మండలంలో 165 పింఛన్లు అక్రమంగా తొలగిం చబడ్డాయని, వీరిలో చాలా మంది 20 ఏళ్లుగా పింఛన్లను పొందుతున్నారని, అప్పటి వైద్యులు 100% లేదా 80% అంగవైకృతను గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేసినప్పటికీ, ప్రస్తుత వైద్యులు 40 శాతంలోపు అంగవైకృత చూపిస్తూ సర్టిఫికెట్లు జారీ చేయడం ఆశ్చర్యకరమని నేతలు అన్నారు.ఈ విధానం ద్వారా ప్రభుత్వం తారుమారు సర్టిఫికెట్ల ఆధారంగా దివ్యాంగుల జీవితాలతో ఆటలు ఆడుతోంది, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని. దివ్యాంగుల పక్కన నిలబడటంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత తీసుకుంటుందని, తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. వైయసీఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సచివాలయాలు ప్రజలకు నేరుగా సేవలు అందించే ప్రధాన కేంద్రాలుగా మారాయి. వేరువేరు శాఖల సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్ల సహకారంతో, పింఛన్లు, సబ్సిడీలు, రేషన్, ఆరోగ్య మరియు సామాజిక సంక్షేమ పథకాలను సమయానికి చేరవేయడం సులభమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులు, దివ్యాంగులు, రైతులు, మరియు పేద కుటుంబాలు సచివాలయాల ద్వారా నేరుగా సంబంధిత సమాచారం పొందుతూ, అవసరమైన సౌకర్యాలను అప్పుడు పొందగలి వాలంటీర్ వ్యవస్థ ద్వారా సామాజిక బాధ్యతను స్వీకరించిన యువత, స్థానికులు ప్రజల సమస్యలను గుర్తించి, తక్షణమే పరిష్కారానికి దోహదం చేసి పింఛన్ల పంపిణీ, రీ వెరిఫికేషన్ ప్రక్రియ, ఆరోగ్య శిబిరాలు, దివ్యాంగుల మరియు వృద్ధుల కోసం ప్రత్యేక సేవలు వంటి కార్యక్రమాల్లో వాలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ విధంగా సచివాలయం మరియు వాలంటీర్ వ్యవస్థ సంయుక్తంగా పనిచేయడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడంలో విజయం సాధించింది.ప్రస్తుత పరిస్థితులను చూసి, ప్రజలు గత వైఎస్ జగన్ పాలనను మళ్లీ కోరుకుంటున్నారని స్పష్టంగా తెలుస్తోంది. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సమయానికి నెరవేర్చడం, ప్రతి సమస్యకు ప్రత్యక్ష పరిష్కారం చూపడం, వృద్ధులు, దివ్యాంగులు, రైతులు, పేదలకు భరోసా కల్పించడం ప్రజల్లో విశేష ఆకర్షణగా నిలిచింది అని వారు అన్నారు.

# ఘనంగా ప్రపంచ శాంతి V దూత మదర్ తెరిస్సా 115వ జయంతి వేడుకలు.

**మదర్ తెరిస్సా సేవలు చరస్మరనీయం వేదాస్ స్వచ్చంద సంస్థ ఫౌండర్ కదిరికోట సునీల్ కుమార్.**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 26 మంగళవారం పట్టణంలోని

మదర్ తెరిస్సా 1910లో జన్మించిన ఒక అల్బేనియన్. ఆమె పేదలు, నిస్సహాయులు, రోగులు మరియు అనాధల కోసం జీవితాంతం సేవ చేసింది. భారతదేశంలో "మిషనరీ ఆఫ్ చారిటీ" అనే సంస్థను స్థాపించి, ప్రపంచవ్యాప్తంగా దానిని విస్తరించింది. ఆమె మానవతా సేవకు గాను 1979లో నోబెల్ శాంతి బహుమతిని, 1980లో భారతరత్నను అందుకుంది.బాల్యం మరియు సన్యాసిగా మారడం.

మదర్ తెరిస్సా ( అసలు పేరు అనైస్ గోంజే బోజాక్సూ )1910, ఆగస్టు 26న అప్పటి ఒట్టోమన్ సామ్రాజ్యంలో భాగమైన స్కోప్జే లో జన్మించింది. 18 సంవత్సరాల వయసులో ఆమె సన్యాసిగా మారడానికి భారతదేశానికి వచ్చి 1928లో సిస్టర్ ఆఫ్ లోరేటాలో చేరింది. ఆమె సెయింట్ థెరీస్ ఆఫ్ లిసియక్స్ గౌరవార్ధం " థెరిస్సా" అనే పేరును ఎంచుకుంది. గుర్తింపు మరియు వారసత్వం.1970లో మాల్కం ముగ్గేరిడ్జ్ రాసిన"సమ్ థింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ " అనే పుస్తకం మరియు డాక్యుమెంటరీ ద్వారా ఆమెకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించింది. ఆమె మానవ సేవలకు గాను 1979లో నోబెల్ శాంతి బహుమతిని, 1980లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను అందుకుంది. ఆమె 1997 సెప్టెంబర్ 5న మరణించింది. ఆమె సేవలు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలకు స్ఫూర్తినిచ్చాయి.ఎమ్మిగనూరులో మదర్ తెరిస్సా విగ్రహం. 2024లో యం. బి యెరూషలేము చర్చి సమీపంలో మదర్ తెరిస్సా విగ్రహాన్ని ఆవిష్కరించారు.

లిమదర్ తెరిస్సా బాటలో కదిరికోట సునీల్ కుమార్.

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే ఆలోచనతో విద్యార్థి దశ నుంచి విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టి 1998లో "వేదస్ స్వచ్ఛంద సంస్థ "ను ప్రారంభించి నేటి వరకు అనేక సేవలను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారు.వేదాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన సేవలు. దేశ ప్రధానులు, దేశ నాయకుల జయంతులు, వర్ధంతులు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించటం. వారు చేసిన సేవలు ప్రజలకు తెయజేయడం. పట్టణంలో,ఇతర ప్రాంతాలలో మతిస్థిమితం లేని వ్యక్తులకు మధ్యాహ్నం ఒక పూట ఉచితంగా భోజనం పెట్టడం. నిరాశ్రయులకు( దిక్కులేని వారికి ) వేదాస్ స్వచ్ఛంద సంస్థ ఆశ్రమం ద్వారా ఆశ్రయం కల్పించడం. ఉచిత అంబులెన్స్ సర్వీస్. చదువు లేని నిరుపేద విద్యార్థులను ఉచితంగా పాఠశాలల్లో చేర్పించడం. ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ. యువతకు %చీూాజ% ద్వారా ఉచితంగా మొబైల్ సర్వీస్ నేర్పించడం. ఉచితంగా కంప్యూటర్ శిక్షణ. అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం ఇలాంటి ఎన్నో సేవలు చేస్తున్నారు.

ఈకార్యక్రమంలో మాచాని వెంకటేష్ మాజీ శాప్ నెట్ చైర్మన్, సప్పోగు ప్రభాకర్ LIC, MRPS రాష్ట్ర ప్రధాన కార్యదరులు జడా రవి, ముత్తు సుమాల జై భీమ్ MRPS జిల్లా అధ్యక్షులు, జై భీమ్ %వీ=ూూ% తాలుక అధ్యక్షులు శావలా బుజ్జిబాబు, వైస్సార్సీపీ నందవరం మండలం జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి జైభీమ్ MRPS నందవరం మండలం ఇంచార్జి శావలా చిన్న పోతప్ప,జైభీమ్ MRPS నందవరం మండలం నాయకులు శావలా శాంతిరాజు,శావల సతీష్ కుమార్, శావలా భాస్కర్, గాంధాళం తయన్న,బలిజ కాపు రామాంజనేయులు,వైస్సార్సీపీ పట్టణ బీసీ మైనార్టీ నాయకులు మద్రి ప్రభాకర్, వైస్సార్సీపీ పట్టణ యస్. సి. సెల్ అధ్యక్షులు మద్రి శివ, %దీజ=ఖీ% మెంబెర్ దిలీప్ కుమార్, వైస్సార్సీపీ పట్టణ ఈసీ మెంబర్ దొరబాబు, మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ రాజశేఖర్, సందీప్,పెద్దయ్య, విష్ణు, శాంతిరాజులు పాల్గొన్నారు.

# నేడు వినాయక చవితి

**ముస్తాబైన మండపాలు**

**కొలువు తీరని ఉన్న బొజ్జ గణపయ్యలు**

**మూడు రోజులపాటు పూజలందుకోనున్న ఏకదంతుడు**

**29 వ తేదీన నిమజ్జనం**

**సి.బెళగల్ ఉత్తేజిత ప్రతినిధి**



ఆగస్టు 26 సి.బెళగల్ మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మండల కేంద్రము సి.బెళగల్ తో పాటు గ్రామాల్లో మండపాలు ముస్తాబయ్యాయి. మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. బుధవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం ముస్తాబైన మండపాలలో బొజ్జ గణపయ్యలు కొలువుదీరనున్నారు. దీంతో మంగళవారం సి.బెళగల్ మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాల తరలింపు జోరుగా సాగాయి. వినాయక విగ్రహాల ధరలు గత ఏడాది కంటే భారీగా ఉన్నాయి. అయినప్పటికీ నిర్వాహకులు పోటీపడి గణపయ్య విగ్రహాలను కొనుగోలు చేసి మండపాలలో కూర్చోబెట్టేందుకు సిద్ధం చేశారు.

**మండపాలకు తరలిన గణనాథులు :**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలలో కూర్చో పెట్టేందుకు గణనాథులను శుక్రవారం నిర్వాహకులు భారీగా తరలించారు. ట్రాక్టర్లలో యువకులు కేరింతల కొడుతూ విగ్రహాలను తీసుకెళ్లారు. పట్టణంలో మరియు గ్రామాలలో ఎక్కడ చూసిన గణనాథులను తరలిస్తున్న వాహనాలు దర్శనమిచ్చాయి. పూజకు అవసరమైన పూలు, పండ్లు చెరుకు గడల వంటి కొనుగోలు కోసం వచ్చిన ప్రజలతో సి.బెళగల్ మండల కేంద్రంలో పండగ సందడి నెలకొంది.

**మూడు రోజులపాటు విశేష పూజలు:**

వినాయక చవితి పర్వదినాన్నిపురస్కరించుకొని మంగళవారం సి.బెళగల్ మండల కేంద్రంలోని మరియు గ్రామాలలో సుమారుగా 110 చోట్ల గణనాథులు ఆశీనులు కానున్నారు. కొలువుదీరిన గణనాథులకు

మూడు రోజులపాటు భక్తుల నుంచి విశేష పూజలు అందుకోనున్నారు. ఈనెల 29వ తేదీన శుక్రవారం తుంగభద్ర నదిలో వినాయక నిమజ్జనం చేయనున్నట్టు ఆయా మండపాల నిర్వాహకులు తెలిపారు.



# మరక మాయం..

అప్లై మొక్కజొన్న పిండి.. కార్న్ స్టార్చ్.. దీనిని మనం ఇంట్లో ఎన్నో రకాలుగా వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి. బట్టలపై నూనె పడిందా.. ఇది అప్లై చేస్తే మరక మాయం.. వంటల దగ్గర్నుంచి ఇంట్లో ఎన్నో పనుల వరకూ కార్న్ స్టార్చ్‌ని చాలా విధాలుగా వాడొచ్చు. కూరలు, చైనీస్ వంటల్లో గ్రేవీ చిక్కగా రావడానికి మనం మొక్కజొన్న పిండిని వాడతాం. కొన్ని స్నాక్స్ క్రిస్పీగా రావడానికి కూడా వీటిని వాడొచ్చు. అదే విధంగా ఇంట్లోని వస్తువులని క్లీన్ చేయడానికి కూడా ఈ కార్న్ స్టార్చ్‌ని వాడొచ్చు. స్ప్రే చేయడం.. అదే పెద్ద గిన్నెలోరెండు కప్పులు గోరువెచ్చని నీరు పోసి దానికి ఓ టేబుల్ స్పూన్ కార్న్ స్టార్చ్, ఓ టేబుల్ స్పూన్ వెనిగర్ వేసి బాగా కలపండి. వీటిని వస్తువులపై స్ప్రే చేసి తర్వాత పేపర్ టవల్‌తో క్లీన్ చేయండి.

అలానే ఈ పేస్టుతో గాజు వస్తువులు, తలుపులు, గ్లాసులు వంటి వాటిని కూడా క్లీన్ చేయొచ్చు. దీంతో అవి కొత్తవాటిలా మెరుస్తాయి. రెగ్యులర్‌గా కాకపోయినా నెలకి ఓ సారైనా క్లీన్ చేయడం మంచిది. ఈ పిండిని క్లీన్ చేయడం వల్ల వెండి వస్తువులు కొత్తగా తళతళ మెరుస్తాయి. అందుకోసం 1 టేబుల్ స్పూన్ కార్న్ స్టార్చ్ తీసుకుని దానికి 2 టేబుల్ స్పూన్ల నీరు తీసుకుని క్రీమ్‌లా చేయాలి. దీనిని వెండి వస్తువుల మీద వేసి కాసేపు ఉంచి ఆ తర్వాత చక్కగా ఓ గుడ్డతో క్లీన్ చేయాలి. ఆ తర్వాత అవి చక్కగా మెరుస్తాయి. నూనె పడిన ప్రాంతంలో పిండిని చల్లండి. దానిని అలానే 12 గంటల పాటు అలానే ఉంచండి. ఇప్పుడే ఈ పిండి బట్టల్లోని నూనెని పీల్చుకుంటుంది. తర్వాత ఈ బట్టలని నీటితో వాష్ చేసి ఎండలో ఆరేస్తే చాలా వరకూ మరక పోతుంది. కొన్నిసార్లు బట్టలపై అనుకోకుండా నూనె పడుతుంది. ఇవి ఎంతగా డిటర్జెంట్‌తో క్లీన్ చేసినా పోవు. అలాంటప్పుడు ఈ కార్న్ స్టార్చ్ సమస్యని ఈజీగా దూరం చేస్తుంది. ఆయిల్ మరకలే కాదు.. బట్టలపై పడిన ఎలాంటి మరకలైనా ఈ పేస్ట్ మాయం చేస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.






# కొత్త చెప్పులు కరుస్తున్నాయా..?

కొత్త చెప్పులు వేసుకుంటే.. చాలామంది కాళ్లు కరుస్తుంటాయి. దీని కారణంగా వాళ్లు సౌకర్యవంతంగా నడవలేరు, కాళ్లు బొబ్బలు కూడా వస్తుంటాయి. కొత్త చెప్పులు కాళ్లను కరవకుండా కొన్ని టిప్స్ సహాయపడతాయి.

కొత్త చెప్పులంటే.. ఎవరికి ఇష్టం ఉండదు. అమ్మాయిలైతే.. పార్టీవేర్, ఆఫీస్ వేర్, ఫ్లాట్స్, హీల్స్, షూస్.. ఇలా రకరకాల పాదరక్షకలు వాడుతుంటారు. కొత్తచెప్పులు చూడటానికి బాగానే ఉంటాయిగానీ.. వేసుకుంటేనే కాస్త ఇబ్బంది పెడుతుంటాయి. అలవాటయ్యే వరకు.. మన పాదాలకు రాసుకుంటాయి. దాంతో చిన్న గాయం లేదా దద్దుర్లు ఏర్పడతాయి. చెప్పులు కాళ్లను కరుస్తుంటే.. చాలా ఇబ్బందిగా ఉంటుంది, సౌకర్యవంతంగా నడవలేం కూడా. అంతేకాదు, కొన్ని సార్లు చెప్పులు వదులుగా ఉంటాయి. కొత్త చెప్పులు కరవకుండా, వదలైన చెప్పులు సౌకర్యవంతంగా వేసుకోవడానికి.. ఎలాంటి టిప్స్ ఫాలో కావాలో ఈ స్టోరీలో చూద్దాం. అతేకాదు, చెప్పులు కరచిన గాయాలను తగ్గించాలో కూడా తెలుసుకుందాం.


కొత్త చెప్పులు వేసుకున్నప్పుడు.. కాళ్లకు డియోడరెంట్ లేదా హెయిర్ సీరమ్ అప్లై చేయండి. ఇలా చేస్తే.. పాదాలు, పాదరక్షలకు మధ్య రాపిడి తగ్గుతుంది. దీంతో మీరు సౌకర్యవంతంగా నడవచ్చు. మీరు కొత్త చెప్పులు వేసుకునే ముందు పాదాలకు కొబ్బరి నూనె లేదా పెట్రోలియం జెల్లీ అప్లై చేసుకోండి. ఇలా చేస్తే.. చెప్పులు కాళ్లను కరవకుండా ఉంటాయి. ఒరుసుకుంటున్న చోట బ్యాండెయిడ్ లేదా సర్జికల్ టేప్ వేయండి. వీటిలోనూ ట్రాన్స్‌పరెంట్ రకాలు ఉంటాయి. వాటిని వేసుకుంటే కనిపించవు, పైగా సౌకర్యవంతంగా ఉంటాయి. కొత్త షూల్లో బేబీ పౌడర్‌ని బాగా చల్లి ఆపై వేసుకున్నా బొబ్బల పడవు. కొత్త చెప్పులు వేసుకున్నప్పుడు.. న్యూడ్ కలర్ సాక్స్‌లు వేసుకోండి. ఇలా చేస్తే.. చెప్పులు కాళ్లను కరవకుండా ఉంటాయి. చాలామంది ఎత్తు మడమల చెప్పులు వేసుకున్నప్పుడో, కాస్త వదులుగా ఉన్న చెప్పులూ, కొత్త బూట్లతో నడుస్తున్నప్పుడో చాలా ఇబ్బంది పడుతుంటారు. ఆ సమస్యల్ని తగ్గించుకోవాలంటే 'హీల్ గ్రిప్స్, హై హీల్ ప్యాడ్స్ ఉంటాయి. ఇవి వేసుకుంటే.. సౌకర్యవంతంగా నడవచ్చు.

నొప్పిని, బొబ్బలు ఇలా తగ్గించండి..

చెప్పులు కరచిన వద్ద.. ఒక వస్త్రంలో ఐస్ క్యూబ్స్ వేసి కాపడం పెట్టండి. ఇలా చేస్తే నొప్పి, వాపు తగ్గుతాయి. చెప్పులు కరచిన చోట, బొబ్బలు ఏర్పడి చోట కలబంద గుజ్జు అప్లై చేయండి. కలబందలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పి, మంటను తగ్గిస్తాయి. ఆలివ్ నూనె, బాదం నూనెను రెండింటిని సమాన భాగాలలో తీసుకోని మిక్స్ చేయండి. ఈ నూనెను చెప్పులు కరచిన చోట అప్లై చేయండి.







# వాటర్ బాటిల్స్ వాసన వస్తున్నాయా..

కొన్నిసార్లు వాటర్ బాటిల్స్ ఎంత క్లీన్ చేసినా ఆ వాసన పోదు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి.

ఎంత కడిగినా వాటర్ బాటిల్స్ వాసన వస్తున్నాయా.. ఇలా చేయండి.. ఏ కాలమైనా వాటర్ ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ వాటర్‌ని మనం ఎక్కువగా బాటిల్స్‌లో క్యారీ చేస్తాం. అయితే, వీటిని ఎక్కువ రోజులు వాడడం వల్ల అదో రకమైన వాసన వస్తుంటుంది. ఎంత క్లీన్ చేసినా ఆ వాసన పోదు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది. అవేంటో తెలుసుకోండి. గిన్నెల్లోని వాసనని పోగొట్టేందుకు టీ, కాఫీ పౌడర్ బాగా హెల్ప్ చేస్తుంది. దీని కోసం టీ పొడితో డికాషన్ తయారు చేయాలి. దీనిని బాటిల్స్‌లో వేసి బాగా షేక్ చేయాలి. ఇది బాటిల్స్‌లోని వాసనని దూరం చేస్తుంది.

నిమ్మరసం..
నిమ్మరసంలో గుణాలు దుర్వాసనలు పోగొట్టేందుకు హెల్ప్ చేస్తుంది. దీని కోసం ముందుగా నిమ్మరసం తీసుకుని బాటిల్‌లో వేయండి. తర్వాత నీరు పోయండి. బాగా షేక్ చేయండి. దీని వల్ల చాలా వరకూ వాసన తగ్గుతుంది. దీని బదులు నారింజ తొక్కలు కూడా వేసి ఇలా చేయొచ్చు.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా బాటిల్స్‌లోని మురికి, వాసనని దూరం చేస్తాయి. ఓ టీ స్పూన్ బేకింగ్ సోడాని తీసుకోండి. దానిని బాటిల్‌లో వేసి నిండా నీరు నింపు ఓ రోజంతా అలానే ఉంచండి. తర్వాత రోజు ఆ బాటిల్‌ని చక్కగా క్లీన్ చేయాలి. దీని వల్ల వాసన తగ్గుతుంది.

సబ్బుతో క్లీన్ చేయడం..
చాలా మంది బాటిల్‌ని సరిగ్గా కడగాలి. ముందుగా సబ్బుతో వారానికి ఓ సారైనా క్లీన్ చేయాలి. ఇలా కడిగాక నీటిని అంతా చక్కగా తుడిచేసి కాసేపు ఎండలో పెట్టాలి.

నోటికి తగలకుండా.. నీరు తాగేటప్పుడు కొంతమందికి నోటికి దగ్గరగా పెట్టి తాగితే మరికొంతమంది నోటికి దూరంగా పెట్టి తాగుతారు. దగ్గరికి పెట్టిన వారు రోజు ఆ బాటిల్‌ని క్లీన్ చేయాలి. లేకపోతే వాసన వస్తుంది.





# ఈ క్రీమ్‌తో మీ స్కిన్ మెరవడం ఖాయం

ఇంట్లోనే తయారు చేసే ఈ క్రీమ్‌తో మీ స్కిన్ కొరియన్స్‌లా మెరవడం ఖాయం కొరియన్స్ స్కిన్ అనేది అందరికీ చాలా ఇష్టం. ఇందుకోసం కాస్ట్లీ క్రీమ్స్ మాత్రమే కాదు. కొన్ని టిప్స్ కూడా హెల్ప్ చేస్తాయి. అందులో భాగంగా రైస్ క్రీమ్ గురించి తెలుసుకుందాం. కొరియన్స్.. వారి స్కిన్, హెయిర్ కేర్.. మొత్తంగా బ్యూటీ కేర్‌లో రైస్‌ని ఎన్నో విధాలుగా వాడతారు. వీటిని వాడడం వల్ల గ్లాసీ స్కిన్ కనిపించడమే కాదు. హెయిర్ కూడా చాలా బావుంటుంది. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. ముఖ్యంగా స్కిన్‌ని మెరిపించేందుకు బియ్యంతో ఓ క్రీమ్ తయారు చేయొచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం.

ముందుగా ఓ కప్పు బియ్యం తీసుకోండి. వీటిని ఓ రెండు సార్లు కడిగి నీటిలో వేసి నానబెట్టండి. అరగంటసేపు నానబెట్టాలి. నానబెట్టిన బియ్యాన్ని చక్కగా అన్నంలా వండుకోవాలి. మెత్తగా వండాలి. 1 కప్పు బియ్యానికి 2 కపులకి పైగానే నీరు పోసి మెత్తగా ఉడికించండి. ఆరబెట్టండి.. దీనిని ఓ గిన్నెలో వేసి ఆరబెట్టండి. ఆరిన అన్నాన్ని మిక్సీ జార్‌లో వేసి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. పేస్టులా చేయాలి. ఇందులో నీరు వేసి జ్యూస్‌లా చేయాలి. దీనిని వడకట్టాలి. మొత్తం పేస్టులా ఉండాలి. స్కిన్‌పై రాసినా ఎలాంటి ఇరిటేషన్ ఉండకుండా చూసుకోవాలి.

తేనె, ఆలివ్ ఆయిల్.. ఇప్పుడు అందులోనే ఓ చెంచా తేనె వేసి బాగా కలపండి. తేనెలో అద్భుత గుణాలు చర్మానికి ఎంతగానో మేలు చేస్తాయి. 5 నిమిషాల తర్వాత ఈ మిశ్రమంలో 2 స్పూన్ల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. దీనిని చక్కగా ఓ పేస్టులా చేయాలి. ఇలా తయారైన మిశ్రమాన్ని ఓ కంటెయినర్‌లో పెట్టాలి. దీనిని మూడు రోజుల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. అంతే మీ క్రీమ్ రెడీ అయినట్లే. ముఖాన్ని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఆరిన తర్వాత ముఖానికి ఈ క్రీమ్ అప్లై చేయండి. 20 నిమిషాల తర్వాత కడగండి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే ముఖంపై మెరుపు వస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.







# షాంపూ చేయడానికి ముందు ఇలా చేస్తే


హెయిర్ కేర్ అనేది చాలా ముఖ్యం. అందులో షాంపూ చేయడం కూడా అంతే ముఖ్యం. షాంపూ చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోవాలి. షాంపూ చేయడానికి ముందు ఇలా చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.. ప్రతి ఒక్కరికి జుట్టు అందంగా, నల్లగా, ఒత్తుగా ఉండాలని కోరుకుంటారు. ప్రతి మనిషి శారీరక సౌందర్యంలో జుట్టు ముఖ్య పాత్ర పోషిస్తుంది. అందుకే జుట్టు కోసం చాలా కేర్ తీసుకుంటారు. పాటించాల్సిన టిప్స్.. హెల్దీ, బ్యూటీఫుల్ జుట్టు అనేది ప్రతి ఒక్కరి కాన్ఫిడెన్స్‌ని పెంచుతుంది. ఇందుకోసం ఖరీదైన సెలూన్స్‌కి వెళ్ళాల్సిన అవసరం లేదు. హెయిర్ కేర్ ప్రోడక్ట్స్ వాడాలి. అయితే, కొన్ని టిప్స్ పాటిస్తే మీ జుట్టుని అందంగా మార్చుకోవచ్చు. అదే విధంగా తలస్నానం చేసే ముందుకు కొన్ని టిప్స్ పాటించాలి. ఇది మీ జుట్టుని అందంగా, మెరిసే లా చేస్తుంది. షాంపూ చేయడానికి ముందు జుట్టుకి నూనె రాయండి. దీని కారణంగా కుదుళ్ళకి నూనె పొరలా ఏర్పడి తేమని అందిస్తుంది. దీని వల్ల షాంపూలోని హానికరమైన ప్రభావాల నుండి కాపాడుతుంది. షాంపూ చేయడానికి ముందు, కొబ్బరి నూనె, ఆలివ్ నూనెతో జుట్టుని మసాజ్ చేయాలి. తర్వాత షాంపూ చేస్తే జుట్టు మెరుస్తుంది. దువ్వడం.. షాంపూ చేయడానికి ముందు జుట్టులో ఎలాంటి చిక్కులు లేకుండా బాగా దువ్వండి. దీంతో షాంపూ జుట్టుని మెరుగ్గా చేస్తుంది. వెడల్పాటి పండ్ల దువ్వెనతో జుట్టుని బాగా దువ్వండి. ఇది షాంపూ చేసేటప్పుడు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. గోరువెచ్చని నీరు.. షాంపూ చేయడానికి ముందు మీ జుట్టుని గోరువెచ్చని, చల్లని నీటితో జుట్టుని మొత్తం తడపండి. తర్వాత జుట్టుని కొద్దిగా స్క్వీజ్ చేయండి. సరైన మొత్తంలో షాంపూ.. జుట్టుకి సరైన మొత్తంలో షాంపూ వాడండి. ఎక్కువగా షాంపూ వేస్తే జుట్టు బలహీనమవుతుంది. మీరు షాంపూని వాడినప్పుడు దానిని గుండ్రంగా మసాజ్ చేయండి. తర్వాత షాంపూ నురగ మొత్తం పోయేలా నీటితో జుట్టుని క్లీన్ చేయండి.






# మగవారు ఈ విషయాలకి చాలా భయపడతారు..

ప్రతి ఒక్కరికీ జీవితంలో ఏదో విషయంలో అనుమానం ఉంటుంది. ముఖ్యంగా పురుషులకి అభద్రతా భావం ఉంటుంది. జీవితంలో మగవారు ఈ విషయాలకి చాలా భయపడతారు.. ఏ వ్యక్తికి అయినా కొన్ని విషయాల్లో కొన్ని ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయి. స్త్రీలే కాదు.. పురుషులకి ఈ విషయాల్లో కొద్దిగా భయం ఉంటుంది. పురుషులు తమ జీవితంలో చాలా విషయాల గురించి భయపడుతుం టారు. ఇది తీవ్రమైన సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌ని తగ్గిస్తుంది. పురుషులు భయపడే కొన్ని విషయాల గురించి తెలుసుకోండి. అంచనాలు అందులేకపోవడం.. సాధారణంగా మగవారిపై చాలా ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటాయి. వాటిని రీచ్ అవ్వడానికి చాలా కష్టపడతారు. అవి నెరవేరనప్పుడు వారి సెల్ఫ్ కాన్ఫిడెనన్స్‌ని దెబ్బతీస్తుంది. మగవారు తమ చుట్టూ ఉన్న వ్యక్తుల అంచనాలకు అనుగుణంగా జీవించాలి. అలా చేయలేనప్పుడు వారు ఓడిపోయినట్లుగా భావించి చాలా ఫీల్ అవుతారు. భావాలను వ్యక్తపరచడం.. ఆడవారు ఏవైనా తమ భావాలను ఈజీగా వ్యక్తపరుస్తారు. కానీ, మగవారు ఇందులో కాస్తా ఫెయిల్ అవుతారు. ఇలాంటి వాటిని ఎలా హ్యాండిల్ చేయాలో తెలియక చాలా టెన్షన్ పడుతారు. ఉద్యోగ భద్రత.. నేటి కాలంలో చాలా సంస్థలు ఉద్యోగులని తొలగిస్తున్నారు. ఈ పోటీ యుగంలో మగవారు తమ ఉద్యోగాల గురించి చాలా టెన్షన్ పడుతుంటారు. ఓ వ్యక్తి తన పని అనేది జీవితంలో చాలా ముఖ్యమైనది. ఉద్యోగంలో భద్రత లేకపోతే చాలా టెన్షన్ పడుతుంటారు. ఫిజికల్లీ.. ఆడవారు ఎలాగైతే మంచి ఫిజిక్ ఉండాలని కోరుకుంటారో.. మగవారు కూడా వేరేవారు ఇతరులలానే మంచి ఫిజిక్ ఉండాలని కోరుకుం టారు. కానీ, వారికి అలా లేకపోతే వారి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తగ్గి భయపడుతుంటారు. సంబంధంలో ప్రేమ, నమ్మకం, విశ్వాసంలో ఉండాలి. లేకుంటే ఆ బంధానికి ద్రోహం చేసినట్టే. దంపతుల మధ్య ఇవి కరువైనప్పుడు వారి పార్టనర్ అభద్రతా భావంతో ఉంటాడు.






# షాపింగ్ చేసేటప్పుడు....

సరుకులు కొంటుంటారు. కొనేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అప్పుడే ఐటెమ్స్, టైమ్ వేస్ట్ అవ్వదు. ప్రతి ఒక్కరికి ఇంటి సామాన్లు కొంటారు. వంట చేయడానికి కిరాణా సామాన్లు అవసరం. షాపింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ బడ్జెట్ ప్రకారం షాపింగ్ చేస్తారు. ఇంటికి కావాల్సిన వస్తువులు కొనేటప్పుడు బడ్జెట్ చూడడం చాలా ముఖ్యం. షాపింగ్ చేసేటప్పుడు ఇది చాలా ముఖ్యం. వంట సామాగ్రి కొనేటప్పుడు, వారానికి ఓ సారి కిరాణా దుకాణానికి వెళ్ళి అవసరాన్ని బట్టి అన్ని వస్తువులు కొనాలి. నోట్‌ప్యాడ్‌లో పెట్టండి. అందులో మీకు ఏం కావాలి.. ఏమేం కొనాలి అనే వస్తువులని నోట్ చేసుకోండి. ఈ లిస్ట్‌లో అవసరమైన వస్తువులని తీసుకోవడంలో హెల్ప్ చేస్తుంది. సబ్బు, లిక్విడ్ లేకుండానే వీటితో గిన్నెలు క్లీన్ చేయొచ్చు.. లేబుల్స్ చెక్ చేయడం.. మీరు ఏవైనా వస్తువులు కొన్నప్పుడు లేబుల్స్ చెక్ చేయండి. ఈ లేబుల్స్‌పై ఆ వస్తువులకి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఉంటుంది. తయారైన డేట్, ఎక్స్‌పైరీ డేట్ వంటి ముఖ్య సమాచారం ఉంటుంది. ఇది చదివాకే కొనాలి. ఎక్స్‌పైర్ వస్తువులు కొంటే వాటిని తిన్నప్పుడు అలర్జీ వంటి సమస్యలు వస్తాయి. కొన్ని వస్తువులని ఎక్కువ రోజులు స్టోర్ చేయొద్దు. ఇవి త్వరగా పాడైపోతాయి. అలాంటి వాటిని తక్కువగా కొనాలి. పాలు, పెరుగు, పనీర్, వెన్న, పండ్లు, కూరగాయలు, బ్రెడ్, కేక్స్, కేకీలు ఇవన్నీ కూడా తక్కువగా కొనాలి. అప్పుడే అవి పాడవ్వకుండా ఉంటాయి. ఇలాంటి వస్తువులని ఎక్కువగా కొనొద్దు. ఎక్కువగా కొనండి.. అయితే, మీరు కొన్ని వస్తువులని ఎక్కువగా కొనొచ్చు. అవి షాంపూలు, బాడీ లోషన్స్, హ్యాండ్ వాష్ సబ్బులు, డిటర్జెంట్స్ ఇలాంటి వాటిపై చాలా సందర్భాల్లో ఆఫర్స్ ఉంటాయి. వీటిని కొనడం వల్ల తగ్గింపు ఉంటుంది. వీటిని ఎక్కువగా కొనొచ్చు. అయితే, కచ్చితంగా ఎక్స్‌పైరీ డేట్ చూసి కొనండి. ఇక ముఖ్యంగా మీరు షాపింగ్‌కి వెళ్ళినప్పుడు క్యారీ బ్యాగ్స్ తీసుకెళ్ళండి. క్లాత్ బ్యాగ్స్ వాడడం మంచిది. షాపుల్లో ప్లాస్టిక్ ఇస్తారు. వాటికి కూడా చార్జ్ చేస్తారు. ఈ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి నష్టం. అందుకే ఇవి కాకుండా క్లాత్ బ్యాగ్, జూట్ బ్యాగ్స్ వాడండి. దీని వల్ల డబ్బు ఆదాతో పాటు పర్యావరణానికి ఎలాంటి నష్టం ఉండదు. ఇలాంటి టిప్స్ పాటిస్తే మీ డబ్బుతో పాటు టైమ్ కూడా ఆదా అవుతుంది. ఎప్పుడైనా సరే అవసరమున్నవే తీసుకోవడం మంచిది. తక్కువ రేటుకి వస్తున్నాయి కదా అని అవసరం ఉన్నా లేకపోయినా తీసుకుంటారు. అలా ఎప్పుడు కూడా తీసుకోవద్దు. దీని వల్ల వాటిని వాడం. డబ్బు వేస్ట్ అవుతుందని గుర్తుపెట్టుకోండి.



# త్వరలో ఆ పని కూడా చేయబోతున్నాం..

## హైడ్రా కమిషనర్ కీలక కామెంట్స్



హైదరాబాద్: చెరువుల వద్ద కలుషిత నీటితో పండిన ఆహారంలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. త్వరలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేయబడుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. నగరంలో వాతావరణ మార్పులను అంచనా వేయడానికి మరిన్ని వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

హైదరాబాద్ నగరంలోని చెరువుల వద్ద ఉన్న బోరు బావుల నీటిలో పాదరసం, కాడ్మియం వంటి హానికర రసాయనాలు ఉన్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీటితో పండిస్తున్న ఆహార ధాన్యాలలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని జాతీయ పోషకాహార సంస్థ గుర్తించిందని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్‌లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

భవిష్యత్తు తరాలకు వందేళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకు హైడ్రా సంస్థ కృషి చేస్తోందని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పష్టమైన వైఖరి ఉందని చెప్పారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయబోతున్నామని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా ఏర్పాటైన తొలి రెండు నెలల్లో చేపట్టిన కూల్చివేతల విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని రంగనాథ్ అంగీకరించారు. భూ యజమానులకు మాత్రమే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టామన్నారు. దీనివల్ల అద్దెకు ఉంటున్న వారు నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం అద్దెదారులకు కూడా నోటీసులు ఇచ్చి, ఖాళీ చేసేందుకు తగిన సమయం ఇస్తున్నామని హైడ్రా కమిషనర్ వివరించారు.

హైదరాబాద్ నగరంలో వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయని, వాతావరణ అంచనాల్లో కచ్చితత్వం పెరగాలంటే మరిన్ని ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అమీర్‌పేటలోని అంబేద్కర్‌నగర్ బస్తీలో ముంపు సమస్యను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పాతబస్తీలోని సల్కం చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీ అయినా, మేడ్చల్ జిల్లాలోని మల్లారెడ్డి కాలేజీ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాలేజీలైనా హైడ్రాకు సమానమేనని, ఎఫ్టీఎల్ (పూర్తి ట్యాంకు స్థాయి) నిబంధనలు అందరికీ ఒకేలా వర్తిస్తాయని చెప్పారు. నాలాల హద్దులను శాస్త్రీయ పద్ధతిలో నిర్ధారించి, వాటికి నోటిఫికేషన్ కూడా ఇస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

# ఓఆర్ఆర్ పరిధిలో పెరగనున్న భూముల ధరలు..

హైదరాబాద్: ఔటర్ రింగు రోడ్డు ప్రాంతంలో భూముల ధరలు పెరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన మార్కెట్ విలువను సవరించడానికి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తోంది. త్వరలోనే ఆయా ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువ పెరగనుంది. మరోవైపు శంషాబాద్ సమీపంలో రూ.300 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు లోపలి, వెలుపలి ప్రాంతాల్లో భూముల ధరలు పెరగనున్నాయి. ఈ మేరకు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను సవరించేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తోంది. ఇటీవల జీహెచ్ఎంసీ 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థల పరిధిలో ఉన్న భూముల మార్కెట్ విలువ సవరణపై జిల్లా అదనపు కలెక్టర్ నేతృత్వంలోని కమిటీలు సమావేశమయ్యాయి. ఈ కమిటీలు ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న ధరలను, వాటిని సవరించే అవకాశాలను చర్చించి, ప్రభుత్వానికి సిఫార్సులు పంపాయి.



ముఖ్యమంత్రి స్థాయిలో కూడా ఈ విషయంపై ఇప్పటికే చర్చ జరిగింది. రాబోయే మంత్రి మండలి సమావేశంలో ఈ సవరణకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. మంత్రివర్గం ఆమోదం తెలిపితే.. ఈ సవరించిన ధరలపై ప్రజల అభిప్రాయాలను కోరేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ తన వెబ్‌సైట్‌లో వాటిని అందుబాటులో ఉంచుతుంది. ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు తెలిపాయి. ఈ మార్కెట్ విలువ సవరణ ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి, రియల్ ఎస్టేట్ లావాదేవీలలో పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినదని అధికారులు తెలిపారు. సవరించిన ధరలు అమల్లోకి వస్తే, ఇళ్లు, భూముల కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ ఖర్చు పెరిగే అవకాశం ఉంది.

**రూ.300 కోట్ల విలువైన సీలింగ్ భూమి స్వాధీనం**

శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని మంఖాల్ రెవెన్యూ పరిధిలో సుమారు రూ.300 కోట్ల విలువైన 24.12 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక భూకబ్జాదారులు ఆక్రమించిన ఈ భూమిని శనివారం భారీ పోలీసు బందోబస్తు మధ్య తిరిగి అదుపులోకి తీసుకున్నారు. మంఖాల్‌లోని సర్వే నంబర్లు 68, 70, 71, 73, 85, 86 లలో ఉన్న ఈ సీలింగ్ (అసైన్డ్) భూమిని వర్టెక్స్ కేఎల్ఆర్ డెవలపర్స్ అనే సంస్థ తమ వెంచర్‌లో కలిపేసుకుని ఆక్రమించుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న కందుకూరు ఆర్డీవో ఆయా సర్వే నంబర్లలో సర్వే చేసి, భూమికి హద్దులు నిర్ణయించారు. తిరిగి ఇలాంటి ఆక్రమణలు జరగకుండా ఉండేందుకు కంచె వేయడానికి గోతులు కూడా తీశారు. ప్రభుత్వ భూములను కాపాడటానికి, వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

# పత్తి పంటలో సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలి:శాస్త్రవేత్తల బృందం

**సి.బెలగల్ ఉత్తేజిత ప్రతినిధి**



సి.బెలగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ అధ్యక్షతన పోలకల్ గ్రామ రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థాన శాస్త్రవేత్తల బృందం (ఆర్ఏఆర్ఎస్), శాస్త్రవేత్త , విష్ణువర్ధన్ (బ్రీడర్), బాలాజీ నాయక్ మరియు శాస్త్రవేత్త చైతన్య (ప్లాంట్ పాథాలజీ) పోలకల్ గ్రామ పరిధిలోని పత్తి పంటలో రైతులకు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ముందుగా పత్తి పంటలో ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి 30 రోజుల కాలవ్యవధిలో ఒకసారి 60 రోజుల్లో కాలవ్యవధిలో రెండవసారి అదేవిధంగా యూరియా భాస్వరం దుక్కిలో ఒకేసారి వేసుకోవాలని తెలిపారు చివరి దుక్కిలో పొటాష్ ఎరువులు అందించాలి అని తెలిపారు. 5 గ్రాముల ఒక లీటర్ నీటికి పైపాటి ఎరువులు 19-19-19 మరియు 13-0-45 పంట అవసరాన్ని బట్టి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పత్తి పంటలు రసం పీల్చే పురుగులు, గులాబీ రంగు పురుగు నివారణకు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పసుపు, నీలం, తెలుపు జిగురు అట్టలను ఎకరంనకు 15 నుంచి 20 చొప్పున పెట్టుకున్నట్లయితే రసం పీల్చు పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలియజేశారు. అదే విధంగా గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరమునకు 10 నుంచి 15 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని గులాబీ రంగు పురుగు ఉధృతిని గమనించి తద్వారా పురుగు మందులను రసం పీల్చే పురుగు నివారణకు 5 %ఎశ్రీ% వేప నూనె ను లీటర్ నీటికి మరియు ఇమిడా క్లోరోఫ్రైడ్ 0.5 %ఎశ్రీ% ,లీటర్ నీటికి లేదా అసిటామ ప్రైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పత్తిలో కాయకులు తెగులు ఆశించినట్లయితే మొదటగా పత్తి పొలంలో నీరు నిలువ ఉండకుండా బయటికి పంపించాలి అదేవిధంగా తెగులు సోకిన చెట్ల వేర్ల దగ్గర ఒక లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి పిచికారి చేసుకోవాలి, అదేవిధంగా కాయ కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 100 %ఎశ్రీ% స్ట్రేప్టోసైక్లిన్ం3 గ్రాముల కాప్స్ కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి పిచికారి చేసుకోవడం వల్ల కాయగూళ్ళు తెగులు నివారించుకోవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. అదే విధంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు తెలియజేసిన యాజమాన్య పద్ధతులు మరియు సమగ్ర సస్యరక్షణ చర్యలను రైతులు తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు విఏఎలు శశికాంత్, లలిత, రైతులు రాఘవరెడ్డి, సత్యారెడ్డి, తిక్కన్న, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు

# వాడీవేడిగా పత్తికొండ మండల సర్వసభ్య సమావేశం

**డిప్యూటీ ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచులు ,ఎంపీటీసీ లు ఆర్ అండ్ బి అధికారులు డుమ్మా దేవాలయం దగ్గర బెల్టు షాపులు పెట్టి అమ్మడం ఎప్పుడు చూడలేదు. ఎక్సైజ్ శాఖ విఫలం.. సర్పంచ్ ప్రమీల**

**పత్తికొండ నూర్ ఉదయం న్యూస్**




మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగిపోయింది మంగళవారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారుఈ సమావేశం ఎంపీపీ నారాయణదాసు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి రెవెన్యూ, విద్యా ,, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, విద్యుత్తు, , ఆర్డబ్ల్యూఎస్ ఎన్ ఆర్ జి ఎస్, హౌసింగ్ ఐసిడిఎస్ వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు కొందరుమండల అధికారులు గైహాజరయ్యారు ఆయా శాఖల సంబంధించిన అధికారులు ఈ సమావేశంలో మండల పరిధిలోని గ్రామాలలో జరిగిన పనులు గురించి చదివి వినిపించారు ఐసిడిఎస్ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లు గ్రామాల్లో అంగన్వాడీలపై పర్యవేక్షణ కోరవడిందని అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని సర్పంచులు నిలదీశారు గ్రామాలలో నాటు సారా విచ్చలవిడిగా అమ్ముతున్నారని దేవాలయాల దగ్గర కూడా నాటుసారా అమ్ముచున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని దూదేకొండ ఎంపీటీసీ, దేవనబండ సర్పంచు ఆ శాఖ అధికారులును నిలదీశారు, డిప్యూటీ ఎంపీడీవో ప్రజా ప్రతినిధులపై నోరు పారేసుకోవడంతో సర్పంచులు ,ఎంపీటీసీలు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీపీ కలగజేసుకోవడంతో సమస్య సద్దుమణిగింది , మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి ఆయాశాఖల అధికారులు డుమ్మా కొట్టడం పై వారి పనితీరు నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శలు చేస్తున్నారు గ్రామాలలో పారిశుధ్యము లోపించి డెంగ్యూ మలేరియా జ్వరాలు అనేక వ్యాధులు ప్రబలుతున్న నివారణ చర్యలపై అధికారులు నాయకులు సమావేశంలో నోరు మెదపకపోవడం విచారకరం, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం ప్రజాప్రతినిధులు వ్యక్తిగత సమస్యల పట్ల అధికారులపై విమర్శలు గుప్పించారు సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కవిత రెడ్డి , తాసిల్దార్ హుస్సేన్ సాబ్ , డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు,వైస్ ఎంపీపీ బలరాముడు ఎంపీటీసీలు పెద్ద ఈరన్న, నెట్టేకల్ సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వద్దు.. కామారెడ్డిలో మహిళల ధర్నా

తెలంగాణ: ప్రభుత్వం అందిస్తున్న 'మహాలక్ష్మి' పథకం కామారెడ్డిలో వివాదానికి దారితీసింది. ఉచిత ప్రయాణాలతో బస్సుల్లో రద్దీ పెరిగి, ఆర్టీసీ సిబ్బంది నుండి అవమానాలు ఎదురవుతున్నాయని మహిళలు ధర్నా చేశారు. ఈ పథకాన్ని రద్దు చేసి, ఎన్నికల హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు, ముఖ్యంగా ఆర్థిక సహాయం మరియు ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ 'మహాలక్ష్మి' పథకం ఇప్పుడు కొత్త వివాదానికి కారణమవుతోంది. ఈ పథకం వల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదుట మహిళలు వినూత్నంగా ధర్నా చేశారు. ఈ పథకాన్ని ఎత్తివేసి.. ఎన్నికల్లో ఇచ్చిన మిగతా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత ప్రయాణం వల్ల బస్సుల్లో విపరీతమైన రద్దీ పెరిగిందని, నిలబడటానికి కూడా స్థలం లేకుండా పోయిందని వారు వాపోయారు. అయితే వారి ప్రధాన సమస్య రద్దీ మాత్రమే కాదు. ఈ పథకం వల్ల తాము ఆర్టీసీ సిబ్బంది నుంచి ఎదుర్కొంటున్న అగౌరవంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'ఉచిత ప్రయాణం చేస్తున్నామన్న చులకన భావంతో కండక్టర్లు మమ్మల్ని నీచంగా చూస్తున్నారు. ఆడవాళ్లమనే మర్యాద కూడా లేకుండా అమర్యాదగా మాట్లాడుతున్నారు' అని ఒక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎక్కడ కావాలంటే అక్కడ బస్సులు ఆపి ఎక్కించుకునేవారని, ఇప్పుడు మహిళలు కనిపిస్తే డ్రైవర్లు బస్సులను ఆపకుండా దూసుకుపోతున్నారని వారు ఆరోపించారు. డ్రైవర్లు తమను దుర్భాషలాడుతున్నారని, ఇది మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు.

ఈ పథకం వల్ల మహిళల మధ్య కూడా విభేదాలు పెరుగుతున్నాయని ధర్నాలో పాల్గొన్న మహిళలు తెలిపారు. బస్సులో సీటు కోసం, ఎక్కడానికి, దిగడానికి జరిగే తోపులాటల్లో మహిళలకు మహిళలే శత్రువులుగా మారి దాడులు చేసుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం తమకు ప్రయాణ సౌలభ్యం కల్పించకపోగా.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని అంటున్నారు. ఫ్రీ బస్సు పథకానికి బదులుగా, ఎన్నికల్లో ఇచ్చిన ఇతర హామీలను ప్రభుత్వం అమలు చేయాలని వారు కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి రూ. 2500 ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేస్తే తమకు మరింత ప్రయోజనం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం ఈ సమస్యలపై తక్షణమే స్పందించి మహిళలకు గౌరవప్రదమైన ప్రయాణాన్ని కల్పించాలని లేదా ఈ పథకాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా వల్ల కామారెడ్డిలో కొంత సమయం ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. సాధారణంగా ఫ్రీ బస్సు పథకాన్ని స్వాగతిస్తున్న మహిళలకు భిన్నంగా కామారెడ్డి మహిళల ఆవేదన అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

## 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం..

# ఆటోలో తీసుకెళ్లి..

తెలంగాణ: ఎన్ని చట్టాలు తెచ్చిన ఒక ఆడపిల్లకు ఇంకా రక్షణ లేకుండా పోతోంది. ఒంటరిగా బయట కనపడితే చాలు కామాంధులు రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారు. అత్యాచారాలు, హత్యలు ఇలా వరుస ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తెలంగాణలో కూకట్‌పల్లి సహస్ర హత్య కేసు మరువకముందే.. భద్రాచలంలో మరో ఘటన చోటు చేసుకుంది. ఇక్కడ ఒక బాలికను ఆటోలో తీసుకెళ్లి.. సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసు విషాదం ఇంకా మనసుల్లో నుంచి ఇంకా బయటకు పోలేదు. ఆ బాధను మర్చిపోక ముందే.. మరో దారుణం జరిగింది. భద్రాచలం ఏజెన్సీలో జరిగిన ఈ ఘటన మానవత్వాన్ని మళ్ళీ ప్రశ్నిస్తోంది. 17 ఏళ్ల ఆదివాసీ బాలికపై జరిగిన ఈ సామూహిక అత్యాచారం ఘటన, సమాజంలో మహిళలకు భద్రత లేదనే చేదు నిజాన్ని మరోసారి రుజువు చేసింది. ఒక అభం శుభం తెలియని బాలిక తన బంధువుల ఇంటికి వెళ్లాలనే ఆశతో బయలుదేరింది. ఆ ప్రయాణమే ఆమె జీవితాన్ని నరకం చేసింది.

**మానవత్వం మరచిన మృగాళ్లు..**

శనివారం సాయంత్రం, చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఆ బాలిక చర్ల మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడి నుంచి వాజేడు వెళ్లడానికి ఒక ఆటో ఎక్కింది. ఆటో డ్రైవర్లు మనుషులు గా కాకుండా మృగాలుగా మారారు. ఆమెకు మత్తు కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి, అపస్మారక స్థితిలోకి వెళ్ళిన తర్వాత ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణం గురించి తెలిసిన తర్వాత.. స్థానికులు వెంటనే ఆమెను ఒక సంరక్షణ కేంద్రానికి తరలించి మానవత్వం చాటారు. ఆ బాలిక శరీరంపై పంటి గాట్లు, గాయాలు చూసి పోలీసులు కూడా చలించిపో యారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఎస్పీ రోహిత్ రాజు.. చర్ల, దుమ్ముగూడెం, పాల్వంచ స్టేషన్ల నుంచి పోలీసు బృందా లను రంగంలోకి దించారు. నిందితులను పట్టుకోవడా నికి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

అత్యాచారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. అయితే... ఎన్ని చట్టాలు ఉన్నా, ఎంత కఠిన శిక్షలు విధించినా, ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయనే ప్రశ్న ప్రజలను వేధిస్తోంది. ఒక ఆడపిల్ల ఒంటరిగా బయటకు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. నిందితులకు కఠిన శిక్ష పడితేనే.. ఇలాంటి నేరాలను కొంతవ రకైనా అరికట్టవచ్చని ప్రజలు కోరుకుంటున్నారు. భద్రా చలం ఘటన సమాజంలోని ఇంకా లోపాలను సూచిస్తుంది.

మహిళలపై గౌరవం లేకపోవ డం, ఇటువంటి నేరాలకు కఠిన శిక్షలు తక్కువగా ఉన్నాయనే భావన ఇలాంటి నేరాలకు దారి తీస్తున్నా యనే చెప్పుకోవాలి. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడం, కఠిన చట్టాలను అమలు చేయడం ద్వారా మాత్రమే ఇలాంటి నేరాలను ఆపవచ్చు.

# జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ కీలక ఆదేశాలు

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది! సెప్టెంబర్ మొదటి వారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నెల 29న జరిగే కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియ వేగవంతం కానుంది!

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు అడుగులు పడుతున్నాయి. సెప్టెంబరు మొదటి వారంలో ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 29న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని.. ఆ నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం సెప్టెంబరు చివరి నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేలా నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుదలగా ఉంది. శనివారం జరిగిన కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఐదుగురు మంత్రులతో ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.



ఇక స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 29న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనున్న నేపథ్యంలో.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక వివరాలను మరోసారి సరిచూసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను చేపట్టారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజన శనివారం జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల పేర్లు, వాటి సంఖ్యను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, ఆ వివరాలను వెంటనే రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.కొన్ని జిల్లాల్లో గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారడం, మరికొన్ని సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం కావడం వంటి మార్పుల కారణంగా స్థానాల సంఖ్యలో గందరగోళం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తమయ్యారు. ఒకసారి తుది జాబితా ఖరారైతే, దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సీట్ల కేటాయింపు జరగాల్సి ఉంటుంది. ఇందులో చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల ప్రక్రియపై ప్రభావం పడుతుందని, రాజకీయ విమర్శలకు తావిస్తుందని అధికారులు భావిస్తున్నారు. అందుకే ఈ ప్రక్రియను కలెక్టర్ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 29న జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉందని సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా అన్ని వివరాలను సిద్ధం చేసి కేబినెట్ ముందు ఉంచేందుకు సిద్ధమయ్యారు. దీంతో త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.



# రేపే ఆఖరి తేదీ.. మిస్ చేసుకుంటే నిరాశే..

ఏపీ: ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏటా రూ.2000 అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆగస్ట్ నాలుగో తేదీన తొలి విడుత నిధులను జమ చేసింది. అయితే సాంకేతిక అంశాలతో అక్కడక్కడా కొంతమంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత నిధులు అందలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారికి మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆ గడువు (ఆగస్ట్ 25) రేపటితో ముగియనుంది. దీంతో రైతులు త్వరపడాలని అధికారులు సూచిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతులకు ముఖ్య గమనిక. రైతన్నలకు అండగా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన కింద ఇప్పటికే అర్హులైన రైతులకు తొలివిడతగా రూ.7000 సాయం కూడా అందించారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేల రూపాయలు అందించగా.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద రూ.2000 అందించింది. దీంతో తొలివిడతలో అర్హులైన ఒక్కొక్క రైతు రూ.7000 లబ్ధి పొందారు.. అయితే సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు అందలేదు.

అలాంటి రైతులు అన్నదాత సుఖీభవ పథకం కోసం మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆగస్ట్ 25వ తేదీ వరకూ అన్నదాత సుఖీభవ పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు సమయం ఇచ్చింది. అయితే ఈ గడువు రేపటితో ముగియనుండటంతో అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ సాయం అందని రైతులు త్వరపడాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. అలాగే ఏ కారణంతో అన్నదాత సుఖీభవ సాయం అందలేదనేదీ రైతులకు తెలియజేస్తున్నారు.

**అన్నదాత సుఖీభవ పథకం రాకపోవటానికి కారణాలు**

అన్నదాత సుఖీభవ డబ్బులు రాకపోవటానికి పలు కారణాలను అధికారులు చెప్తున్నారు. లబ్ధిదారుల్లో కొంతమంది చనిపోయి ఉండటం, అలాగే రైతుల బ్యాంక్ ఖాతాలకు ఎన్‌పీసీఐ మ్యాపింగ్ లేకపోవటం, ఆధార్ సీడింగ్ నమోదు చేయించుకోకపోవటం, ఈ కేవైసీ పెండింగ్ కారణాలతో సాయం అంది ఉండకపోవచ్చని చెప్తున్నారు. అలాగే భూముల క్రయవిక్రయాలు, పెళ్లిళ్ల సమయంలో పొలం కట్నంగా అందించడం, భూమి బదలాయింపు వంటివి కూడా కారణం కావచ్చని చెప్తున్నారు. అలాంటి వారి పేర్లు పెండింగ్ జాబితాలో ఉన్నాయని.. ఆయా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకుంటే అన్నదాత సుఖీభవ పథకం సాయం అందుతుందని వివరిస్తున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు రేపే (ఆగస్ట్ 25) ఆఖరి రోజని.. అర్హులైన రైతులు త్వరపడాలని సూచిస్తున్నారు.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిసి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. కేంద్రం వాటాగా రూ.6000తో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి ఏటా రూ.20000లను మూడు విడతల్లో రైతులకు అందించనుంది. ఒక విడతలో రూ.7000, రెండో విడతలో రూ.7000, మూడో విడతలో రూ.6000 చొప్పున అందించనున్నారు. ఈ క్రమంలోనే ఆగస్ట్ నాలుగో తేదీన అన్నదాతు సుఖీభవ తొలి విడత నిధులను 47 లక్షల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేశారు.

# అనంతపురంలో తీవ్ర ఉద్రిక్తత.. రంగంలోకి దిగిన ఎన్టీఆర్ అభిమానులు



అనంతపురం: జూనియర్ ఎన్టీఆర్ వార్ 2 సినిమా విడుదల సందర్భంగా చెలరేగిన వివాదం ఇంకా సద్దుమణగలేదు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దుగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ వార్ 2 విడుదల సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్‌పై అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేశారంటూ ఒక ఆడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో ఆగ్రహించిన ఎన్టీఆర్ అభిమానులు.. దగ్గుపాటి కార్యాలయాన్ని ముట్టడించారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దిగి వచ్చిన ఎమ్మెల్యే అది ఫేక్ ఆడియో క్లిప్ అని.. దాని వల్ల ఎవరైనా బాధ పడి ఉంటే క్షమించమని కోరాడు. దీంతో వివాదం కాస్త సద్దుమణిగినట్లే కనిపించింది. కానీ నేడు అనగా ఆదివారం నాడు మళ్లీ రాజుకుంది. జూనియర్ ఎన్టీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అభిమానులు.. 48 గంటల్లోగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బహిరంగ క్షమాపణ చెప్పాలని.. అలానే ఆయనను టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలంటూ అల్టిమేటం జారీ చేశారు. ఆ గడువు కాస్త ముగియడంతో ఆదివారం నాడు ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే దగ్గుపాటి నివాసాన్ని ముట్టడిస్తారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆదివారం ఆయన ఇంటి దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. దగ్గుపాటి.. జూనియర్ ఎన్టీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఫ్యాన్స్ ఆందోళనకు దిగడమే కాక.. ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో అనంతపురంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# అప్పుడు జగన్.. ఇప్పుడు చంద్రబాబు.. సేమ్ టు సేమ్ డైలాగ్





ఏపీ: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమిలోని ఏ పార్టీకి కూడా టీవీ ఛానల్, పత్రిక లేదని, జగన్‌కు మాత్రం ఉన్నాయని అన్నారు. ఈ మాటలు విన్న జనాలు.. గతంలో జగన్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తు చేసుకుంటున్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగిన సభలో చంద్రబాబు, గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అర్హులకే పింఛన్లు అందిస్తామని, నేర చరిత్ర ఉన్నవారిని రాజకీయాలకు దూరం పెట్టాలని పిలుపునిచ్చారు.

తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కూటమిలో ఉన్న మూడు పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీలకు టీవీ ఛానల్ కానీ, పేపర్ కానీ లేదని తెలిపారు. కానీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు టీవీ, పేపర్ రెండు ఉన్నాయన్నారు. టీడీపీకి, పవన్ పార్టీకి అవి లేవంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు విన్న జనాలు గతంలో వైఎస్ జగన్ కూడా సేమ్ ఇదే డైలాగ్ కొట్టారని గుర్తు చేసుకుంటున్నారు.

గతంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. నేను ఏ టీవీ ఛానళ్లను, మీడియాను నమ్ముకోలేదు అని తెలిపారు. తనకు జనాలు అండగా ఉన్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మాదిరి తనకు టీవీ ఛానళ్లు, పేపర్లు తోడుగా లేవని.. నిజాయతీ, దేవుడు మాత్రమే అండగా ఉన్నారని తెలిపారు. అప్పుడు చంద్రబాబు నాయుడు జగన్ వ్యాఖ్యలపై స్పందిస్తూ సాక్షి, బ్లూ మీడియా ఎవరిది అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా సేమ్ నాడు జగన్ అన్న డైలాగ్‌నే రిపీట్ చేశారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో టీవీ ఛానల్, పేపర్ ఉంది ఒక్క జగన్‌కే అన్నారు. టీడీపీ, జనసేనలకు టీవీ ఛానల్, పేపర్ లేవన్నారు. తన సొంత ఛానల్, టీవీల ద్వారా జనగ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అవాస్తవాలను జనాల బుర్రల్లోకి ఎక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని మండి పడ్డారు.

అలానే ఏపీలోని ఆడబిడ్డలపై కొందరు నీచులు ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారంటూ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో దొంగలకు, వికలాంగులు కాని వాళ్లకు కూడా పింఛన్లు ఇచ్చారని ఆరోపించారు. పేదల ముసుగులోని దొంగలకు పింఛన్లు ఇస్తున్నారని.. వాళ్లందరికి తొలగించి అర్హులైన వారికే పెన్షన్ ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం నేరచరిత్ర ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి వచ్చారని సీఎం చంద్రాబాబు ఆరోపించారు. వారికి అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కలేదని.. అందుకే బయట కూటమి పాలనపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. హత్యలు, నేరాలు చేసేవారిని చేరదీయవద్దని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలానే వైఎస్సార్సీపీ నిర్లక్ష్యం వల్లనే పోలవరం దయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు తెలిపారు. వాళ్లు చేసిన తప్పును ఇతరులపై నెట్టడం వారికి ముందు నుంచే అలవాటన్నారు. ప్రస్తుతం వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇంటికి వెళ్లి మరీ పెన్షన్ అందజేస్తున్నామని.. జనాలు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు.

# వినాయక మండపాలకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి..



ఏపీ: దేశవ్యాప్తంగా వినాయక చవితి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. వాడవాడలా గణనాథుడు కొలువుదీరనున్నాడు. ఇక గణేష్ పండుగ సందర్భంగా యువత హడావిడి చెప్పనక్కర్లేదు. వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేసి.. మండపాలకు తీసుకెళ్లే సమయంలోనూ గణేష్ ఆగమనం అంటూ.. ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి. వినాయకుడి విగ్రహాలు, మండపాల ఏర్పాటు కోసం ఏపీలో సింగిల్ విండో పద్ధతిలో వేగంగా అనుమతులు జారీ చేస్తున్నారు. https:///ganeshutsav.net అనే వెబ్‌సైట్ ద్వారా వినాయకుడి మండపాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏపీ పోలీసులు, అధికారులు సూచిస్తున్నారు.

వినాయకుడి విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేసేందుకు అనుమతి తప్పనిసరి. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ, అడ్రస్, అసోసియేషన్ లేదా కమిటీ పేరు వంటి వివరాలు పొందుపరచాలి. అలాగే వినాయకుడి మండపం స్థలం, గణేష్ విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు వంటి వివరాలు తెలియజేయాలి. విగ్రహం ఏర్పాటుచేసే ప్రాంతం ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందనే వివరాలతో పాటుగా.. విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లను, వారి ఫోన్ నంబర్లను కూడా సమర్పించాల్సి ఉంటుంది. అలాగే నిమజ్జనం ఏరోజు, ఎన్ని గంటలకు చేస్తారు, ఎలాంటి వాహనం వినియోగిస్తున్నారనే దానికి సంబంధించిన పూర్తి చేసి వివరాలు నమోదు చేసి దరఖాస్తును సమర్పించాలి.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత పోలీసులు వచ్చి ఆ ప్రాంగణాన్ని పరిశీలిస్తారు. ఆ తర్వాత అనుమతులు మంజూరు చేస్తారు. ఇక దరఖాస్తు చేసుకున్న తర్వాత ఎన్‌వోసీ డౌన్ లోడ్ చేసుకోవడానికి https:///ganeshutsav.net/application Status లోకి వెళ్లాలి. అక్కడ మొబైల్ నంబర్ ఎంటర్ చేసిన వెంటనే ఎన్ఓసీతో పాటుగా నిబంధనలతో కూడిన క్యూఆర్‌కోడ్ వస్తుంది. దానిని డౌన్ లోడ్ చేసుకుని.. లామినేషన్ చేయించి వినాయకుడి మండపంలో ఉంచాలి. వినాయకుడి మండపం తనిఖీకి వచ్చే అధికారులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను పరిశీలిస్తారని అధికారులు చెప్తున్నారు. మరోవైపు పోలీసుల అనుమతి లేకుండా గణేశుడి విగ్రహాలు, పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయడానికి వీలు లేదు. అనుమతుల జారీ ప్రక్రియ పూర్తి ఉచితంగా చేపడుతున్నారు. అలాగే వినాయకుడి విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, ఎక్కువ సౌండ్ వచ్చే సిస్టమ్‌లు, డీజేలు ఉపయోగించకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అలాగే వినాయకుడి మండపాల ఏర్పాటుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై సందేహాలు ఉంటే.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

వినాయకుడి మండపాల ఏర్పాటు కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే పోలీసులు, రెవెన్యూ, విద్యుత్ శాఖ, పంచాయతీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వీటిని పరిశీలించి.. ఆ మండపానికి క్యూఆర్ కోడ్‌ను కేటాయిస్తారని అధికారులు చెప్తున్నారు. మండపాల వద్ద ఏ ఘటనలు జరిగినా నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. అలాగే ప్రైవేటు స్థలంలో విగ్రహాలను ఏర్పాటు చేయాల్సి వస్తే.. స్థల యజమాని నుంచి రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలని సూచిస్తున్నారు.

# అదానీ సంస్థకు 1200 ఎకరాల భూమి కేటాయింపు

**ఆరేళ్ల క్రితం అనగా 2019లోనే ఈ ప్రాజెక్టు పూర్తయి అమల్లోకి వచ్చింది. అయితే తాజాగా రెవెన్యూ శాఖ ఈ భూకేటాయింపులకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.**




ఏపీ: ప్రభుత్వం అదానీ సంస్థకు కడప జిల్లాలో 1200 ఎకరాల భూమి కేటాయించింది. 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు కోసం ఈ భూమిని 33 ఏళ్ల లీజు ప్రతిపాదికన కేటాయించింది. అయితే ఈ ప్రాజెక్టు 2019లో పూర్తయింది. భూమి లీజుకు సంబంధించి తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లీజు ఫీజు 2019 నాటి మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణయించింది. అలానే ప్రతి ఐదు సంవత్సరాలకు 10శాతం పెరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదానీ సంస్థకు రాష్ట్రంలో భారీ ఎత్తున భూమి కేటాయించింది. అయితే ఈ కేటాయింపులు ఇప్పుడు జరిగినవి కాదు. 9 సంవత్సరాల క్రితం అనగా 2016లోనే 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టుకు 1200 ఎకరాల ప్రభుత్వ భూమిని ముందస్తు పొజిషన్ కింద కేటాయించింది. ఆరేళ్ల క్రితం అనగా 2019లోనే ఈ ప్రాజెక్టు పూర్తయి అమల్లోకి వచ్చింది. అయితే తాజాగా రెవెన్యూ శాఖ ఈ భూకేటాయింపులకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్ట్‌కు 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన ఆ భూమిని కేటాయిస్తున్నట్లుగా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే లీజు ఫీజు మాత్రం.. 2019 నాటి మార్కెట్ విలువ ఆధారంగానే ఉంటుందని తెలిపింది. అంటే 10 శాతం లీజు ఫీజు ఉంటుందని ఉత్తర్వుల్లో చెప్పుకొచ్చింది. అలానే ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి లీజు ఫీజు 10 శాతం పెరుగుతుందని ఉత్తర్వుల్లో వెల్లడించింది.

ఈ ప్రాజెక్ట్ విషయానికి వస్తే.. సుమారు పదేళ్ల క్రితం అనగా 2016లో గవర్నమెంట్ సంస్థ అయిన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ నుంచి.. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖకు ఒక దరఖాస్తు వచ్చింది. దాని సారాంశం ఏంటంటే.. అదానీ సోలార్ ఎనర్జీ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలోని ధోడియం, వడ్డిరాల గ్రామాల్లో 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనుకుంటోందని తెలిపింది. అందుకు అవసరరమైన భూములు కేటాయించాలని కోరింది.

దీనికి నాటి ప్రభుత్వం ఆమోదం తెలిపి.. భూమి ధర, కేటాయింపు వివరాలను నిర్ణయించకుండానే.. ముందస్తు పొజిషన్‌కు అనుమతించింది. ధోడియం, వడ్డిరాలలో సుమారు 1200 ఎకరాలు, 94.36 ఎకరాల భూమిపై అదానీకి ముందస్తు పొజిషన్ ఇచ్చారు. ఆరేళ్ల క్రితం అనగా 2019 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేశారు. అయితే ఆ తర్వాత కూడా ఈ కంపెనీకి భూ కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయలేదు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కానీ తాజాగా ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన అధికారులు గతంలో చేసుకున్న భూకేటాయింపు ప్రతిపాదనలు తెప్పించుకున్నారు. ఏపీఎల్ఎమ్ఏలో భూకేటాయింపు విధానంపై చర్చించారు. దీని ప్రకారం 33 సంవత్సరాల ప్రతిపాదికన భూమిని 33 లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. 2019 నుంచి లీజు కాలం అన్నట్లుగా, లీజు ఫీజును భూమి మార్కెట్ విలువలో 10 శాతంగా నిర్ధారించారు. ధోడియంలో ఎకరా భూమికి 3 లక్షల రూపాయలు, వడ్డిరాలలో ఎకరానికి 6.25 లక్షలుగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆర్టీసీ భారీ శుభవార్త..

ఏపీ: కూటమి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఉచిత బస్సు పథకం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు పథకం అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరుగుతోంది. స్త్రీ శక్తి అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ప్రతి రోజు సుమారు 21 లక్షల మంది మహిళలు ఈ పథకాన్నివినియోగించు కుంటున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు తెలిపారు.


పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం అమల్లో ఉంది. అయితే ఉచిత ప్రయాణం అమల్లోకి రావడం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో.. కొన్ని ప్రాంతాల్లో మహిళలు, పురుషులు బస్సుల్లో ప్లేస్ దొరక్క ఇబ్బంది పడుతున్నారు. అయితే సమస్యను పరిష్కరించేందుకు ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది.

రద్దీని దృష్టిలో పెట్టుకుని.. త్వరలోనే 1,050 ఎలక్ట్రిక్ బస్సులు, 1,500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సిద్ధం అయ్యింది. కొత్త బస్సులు అందుబాటులోకి వస్తే రద్దీ తగ్గి.. ప్రయాణం సౌకర్యవంతంగా సాగుతుంది అంటున్నారు. ఇక ఈ ఉచిత బస్సు పథకం కింద తిరుమల కొండపైకి వెళ్లే బస్సుల్లో కూడా ఆడవారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. అయితే ఘాట్ రోడ్డు ప్రయాణం కారణంగా సీట్లు నిండే వరకు మాత్రమే అనుమతిస్తున్నారు. హస్పిటల్స్, పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళలు, చిన్న ఉద్యోగాలు చేసే వారు ఈ పథకాన్ని అధికంగా వినియోగించుకుం టున్నారని ఆర్టీసీ తెలిపింది. అలానే తూర్పు గోదావరి నుంచి భద్రాచలానికి వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# సెప్టెంబర్ 7 దుర్గ గుడి మూసివేత..

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయాన్ని సెప్టెంబర్ 7న మూసివేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 7, మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఆలయాన్ని మూసివేయనున్నట్లు దుర్గమల్లేశ్వరస్వామి దేవస్థానం ప్రకటించింది. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రహణం సమయం పూర్తయిన తర్వాత అనగా సెప్టెంబర్ 8న తెల్లవారు జామున 3 గంటలకు ఆలయాన్ని తెరిచి, సంప్రోక్షణ, అభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 7న కనకదుర్గమ్మ ఆలయాన్ని మూసి వేయనున్నారు. ఈమేరకు దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం కీలక ప్రకటన చేసింది. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం ఏర్పడుతుంది. చంద్ర గ్రహణం నేపథ్యంలో సెప్టెంబరు 7వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటల నుంచి విజయవాడ దుర్గమ్మ ఆలయాన్ని మూసివేస్తున్నట్టుగా ప్రకటిం చారు. దీనికి సంబంధించిన వివరాలను ఆలయ ఈవో వెల్లడించారు. సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడనుండ టంతో అమ్మవారి ఆలయం తలుపులు మూసివేయమని వైదిక కమిటీ తెలిపిందని చెప్పారు. సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి 9. 56 గంటల నుంచి అర్ధరాత్రి 1.26 గంటల వరకు చంద్రగ్రహణ సమయం కొనసాగుతుంది అన్నారు. చంద్రగ్రహణం నేపథ్యంలో సెప్టెంబర్ 7 మధ్యాహ్నం 3.30 గంటల నుంచి కనక దుర్గమ్మవారి ప్రధాన ఆలయంతో పాటుగా మల్లేశ్వర స్వామి, ఇతర ఉపాలయాలన్నింటినీ మూసివేస్తున్నట్టు ప్రకటించారు. గ్రహణకాలం ముగిసిన తర్వాత అనగా సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు గుడి తలుపులు తెరిచి సంప్రోక్షణ, స్నపనాభిషేకం వంటి క్రతువులు నిర్వహిస్తామని వెల్లడించారు. అనంతరం అర్చన, మహానివేదన, హారతి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

# పొలిటికల్ ఎంట్రీపై నారా రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు..



రాజమండ్రి: రాజకీయ అరంగేట్రంపై యంగ్ హీరో నారా రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన నటించిన సుందరకాండ సినిమా విడుదల సందర్భంగా రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ ఎంట్రీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన కుటుంబం నుంచి వచ్చిన వారు రాజకీయాల్లో ఎంతో గొప్ప స్థాయికి చేరుకున్నారని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వస్తే.. ఆ విషయం తప్పకుండా మీడియాకు చెబుతాను అన్నారు.

మన దేశంలో సినిమాలు, రాజకీయాలకు విడదీయరాని సంబంధం ఉంది. సినిమాల్లో రాణించిన వారిలో చాలా మంది రాజకీయాల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నేటికి కూడా చాలా మంది సినీ సెలబ్రిటీలు రాజకీయాల్లో రాణిస్తున్నారు. ఇప్పుడీ జాబితాలోకి మరో వ్యక్తి చేరారు. ఆయనే నారా రోహిత్ . రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రోహిత్ సినిమాల్లో రాణిస్తున్నారు. తాజాగా తన పొలిటికల్ ఎంట్రీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాలిటిక్స్, సినిమాల్లోకి వస్తే ఆపేది ఎవరని ఆయన ప్రశ్నించారు.

తాజాగా నారా రోహిత్ రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి వస్తే తప్పకుండా అందరికి చెబుతాను అన్నారు. తన పెదనాన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అన్నయ్య నారా లోకేష్ వీరంతా తమ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి రాణిస్తున్నారని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వస్తే తనను ఎవరూ ఆపరని చెప్పుకొచ్చారు. నిజంగానే తాను పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తే.. కచ్చితంగా అందరికి చెబుతాను అన్నారు. నారా రోహిత్ హీరోగా నటించిన సుందరకాండ సినిమా ఆగస్టు 27న విడుదల కాబోతుంది. దీంతో చిత్ర బృందం రాజమండ్రిలో సందడి చేసింది. ఈ సందర్భంగా నారా రోహిత్ మాట్లాడుతూ.. రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

నారా రోహిత్ హీరోగా నటించిన సుందరకాండ సినిమాలో ప్రతివాఘవి, శ్రీదేవి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి సంతోష్ నిర్మాతగా ఉన్నారు. చిత్రబృందం మాట్లాడుతూ.. పాత సుందరకాండ సినిమాకి ఈ సినిమాకి ఎలాంటి పోలిక లేదన్నారు. అందుకే ఈ సినిమాకు రెండు ఒకటి కాదు అనే ట్యాగ్ లైన్ పెట్టామని తెలిపారు. ఇది కుటుంబ కథ చిత్రమని, లవ్ స్టోరీతో తెరకెక్కిచాము అన్నారు. నారా రోహిత్ విషయానికి వస్తే.. ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. నారా రోహిత్. హీరోగా మాత్రమే కాక నిర్మాతగా కూడా మారి మంచి చిత్రాలు తెరకెక్కిస్తున్నారు. రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి నాయుడు. కొన్నాళ్ల క్రితమే ఆయన చనిపోయారు. నారా రోహిత్ న్యూయార్క్ ఫిలిం అకాడమీలో శిక్షణ పొందరు. ఈయన.. బాణం, అసుర, సోలో, రౌడీ ఫెలో, ప్రతినిధి 1, 2 చిత్రాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం సుందరకాండ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

# చిరంజీవి అలాంటివాడు కాదు..






ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ , మెగాస్టార్ చిరంజీవి మధ్య ఎంతో కాలంగా అనుబంధం కొనసాగుతోంది. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే యండమూరి కొన్నిసార్లు మెగా ఫ్యాన్స్ నుంచి ట్రోలింగ్‌కి కూడా గురయ్యారు. యండమూరి రాసిన అభిలాష, రాక్షసుడు, డబ్బు ది పవరాఫ్ డబ్బు, నల్లంచు తెల్లచీర వంటి నవలలు చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కాయి.

యండమూరి డైరెక్షన్లో చిరంజీవి ఓ సినిమాలో నటించారు. అదే 'సువర్ణపురం పోలీస్‌స్టేషన్'. కానీ ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా శనివారం కళారవిందం సంస్థ యండమూరి వీరేంద్రనాథ్‌కి జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిరంజీవితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన గురించి కొన్ని కీలక విషయాలు వెల్లడించారు.

'చిరంజీవి సినిమా నిర్మాణంలో, కథల విషయంలో కల్పించుకుని డైరెక్టర్లకు సూచనలు చేస్తుంటారని చాలామంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఆయనతో నేను 15 సినిమాలకు పనిచేశా. తనకు సంబంధం లేని విషయాల్లో ఆయన ఏనాడూ వేలు పెట్టడం చూడలేదు. ఆయన కేవలం నటుడిగా తన పని తాను చేసుకుని వెళ్లిపోయారు. చిరంజీవిపై ఇలాంటి వార్తలు రావడం కరెక్ట్ కాదు' అని యండమూరి వీరేంద్రనాథ్ తెలిపారు. చిరంజీవిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కొంతకాలం క్రితం ఓ ఇంజనీరింగ్ కాలేజీ ఫంక్షన్ కు చీఫ్ గెస్టుగా హాజరైన యండమూరి వీరేంద్రనాథ్.. చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రామ్‌చరణ్‌ని హీరోని చేయాలని చిన్నప్పటి నుంచి వాళ్లమ్మ సురేఖ వాడికి కరాటే, డ్యాన్స్ నేర్పించేది. చరణ్‌కి దవడ సరిగ్గా ఉండేది కాదు. ఆపరేషన్ చేసి దాన్ని సవరించారు. 'మగధీర'తో వాడు స్టార్ హీరో అయ్యాడు' అని అన్నారు. అప్పట్లో ఆయన చేసిన వ్యాఖ్యలు మెగా ఫ్యాన్స్‌కి ఆగ్రహం తెప్పించాయి.

# ఆ రిలేషన్స్‌తో జీవితం నాశనమైంది..



బాలీవుడ్‌లో ఓ దశాబ్దం పాటు అగ్ర హీరోయిన్‌గా కొనసాగి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించింది మనీషా కొయిరాలా. సుభాష్ ఘయ్ తీసిన '1942 ఎ లవ్ స్టోరీ' సినిమాలో మనీషా కొయిరాలా అందాన్ని మర్చిపోవడం బాలీవుడ్ ప్రేక్షకులకి అంత తేలిక కాదు. అంతలా మెస్మరైజ్ చేసింది మనీష. నేపాల్‌లో పుట్టి పెరిగిన మనీషా 'సౌదాగర్' అనే హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆపై తెలుగు, తమిళ తెరపైనా తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించింది. 'క్రిమినల్' మూవీలో ఆమె అందాలు, అమాయకత్వం తెలుగు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. సౌత్‌లో ఆమె చేసిన బొంబాయి, ఒకేఒక్కడు చిత్రాలు ఘనవిజయం సాధించాయి. 2010లో తమ దేశానికి చెందిన వ్యాపారవేత్త సామ్రాట్ దహల్‌ను పెళ్లి చేసుకోగా.. 2012లో వీరిద్దరూ విడిపోయారు. అనుకోకుండా అదే ఏడాది అండాశయ క్యాన్సర్ బారిన పడింది. రెండేళ్ల పాటు చికిత్స తీసుకున్నాక దాని నుంచి కోలుకుని సాధారణ జీవితాన్ని గడుపుతోంది. ప్రస్తుతం తన వయసు పాత్రలు పోషించేందుకు సిద్ధమై బాలీవుడ్‌లో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించి అనేక విషయాలు షేర్ చేసుకుంది.

వెండితెరపై గ్లామర్‌ను గుబాళింపజేసిన మనీషా కొయిరాలా చాలా అఫైర్లు నడిపించినట్లు బాలీవుడ్‌లో కథలు కథలుగా చెప్పుకునేవారు 1996లో 'అగ్ని సాక్షి'లో కలిసి నటించినప్పుడు ఆమెకు నానా పటేకర్‌తో అనుబంధం ఏర్పడింది. అప్పటికే పెళ్లయిన నానా పటేకర్ తరుచూ తెల్లవారుజామన మనీషా ఇంటి నుంచి తిరిగి రావడాన్ని చాలామంది గమనించేవారు. తమ గురించి ఎవరేమనుకున్నా వారు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరించేవారు. ఆ తర్వాత 'సౌదాగర్'లో నటించిన వివేక్ ముష్రాన్‌తో, 'మార్కెట్' సినిమాలో ఆర్యన్ వెడ్‌తోనూ ఆమె సంబంధాలు కొనసాగించినట్లు వార్తలొచ్చాయి. అలాగే డీజే హుస్సేన్, క్రిస్పిన్ కొనరాయ్, సిసిల్ అంథోనీ, డోరిస్ వంటి పేర్లు కూడా వినిపించాయి. ఈ మొత్తం అనుభవాల తర్వాత 2010లో సామ్రాట్ దహాయ్‌ని ఆమె వివాహం చేసుకోగా రెండేళ్లకే విడాకులు తీసుకుంది.

తాజాగా తన రిలేషన్స్ గురించి మనీషా కొయిరాలా స్పందిస్తూ.. 'నా లైఫ్‌లో ఈ రిలేషన్‌షిప్స్ వల్ల చాలా టైమ్, ఎనర్జీ వేస్ట్ చేసుకున్నాను. ఇది నా వ్యక్తిగత జీవితంపైనా ప్రభావం చూపించింది. ప్రస్తుతం నేను సింగిల్‌గా ఉన్నా జీవితం ప్రశాంతంగా ఉంది. ఒంటరితనపు భావన కలుగుతున్నా కొన్ని సమయాల్లో ఆ ఆలోచనల నుంచి బయటికొచ్చి స్వతంత్రంగా జీవించడం గొప్ప అనుభవం' అని చెప్పుకొచ్చింది మనీషా కొయిరాలా.

# మెగాఫోన్ పట్టనున్న సమంత..



తన అభినయంతో ప్రేక్షకులను అలరించిన సమంత, నిర్మాతగా కూడా తన ప్రతిభను నిరూపించుకుంది. ఫిలిం నగర్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, సమంత త్వరలోనే దర్శకురాలిగా మారనుందట. ఈ ప్రాజెక్ట్ కోసం కథను కూడా సిద్ధం చేసిందని చెబుతున్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో సమంత సినిమాలు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నిర్మాతగా 'శుభం' అనే చిత్రాన్ని తీయగా ప్రేక్షకులు ఆదరించారు. ఇప్పుడు దర్శకురాలిగా కూడా సమంత తన ప్రతిభను చూపుతుందా అన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.

హీరోయిన్ సమంత గురించి పరిచయం అక్కర్లేదు. 2010లో 'ఏం మాయ చేశావె' అంటూ ప్రేక్షకుల్ని మాయ చేసిన ఈ చెన్నై చంద్రం అక్కడి వెనుదిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళ భాషల్లో అగ్ర హీరోలందరితో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఆ తర్వాత అక్కినేని నాగచైతన్యని వివాహం చేసుకోగా.. మూడేళ్లకే వారి బంధం బీటలు వారింది. విడాకుల తర్వాత ఊ అంటామా మామా ఊఊ అంటావా అంటూ 'పుష్ప'లో ఐటెమ్ సాంగ్‌తో ఇరగదీసింది. 'ది ఫ్యామిలీ మెన్' వెబ్ సిరీస్‌లో శృంగార సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. కొన్నాళ్ల క్రితం మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సమంతా చాలా ఇబ్బందులు పడింది. దాని చికిత్స కోసం విదేశాలకు సైతం వెళ్లింది. ఈ మధ్యకాలంలో నిర్మాతగా మారిని ఆమె ట్రాటాలా మూవింగ్ పిక్చర్స్ అనే బ్యానర్ ఏర్పాటు చేసిన కొత్త నటీనటులతో 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. నిర్మాతగా తొలి చిత్రంతోనే హిట్టు అందుకున్న సామ్.. తాజాగా 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తూనే దానికి నిర్మాతగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా బాలీవుడ్‌లో 'సిటాడెల్' వెబ్ సిరీస్‌తో ఆకట్టుకున్న ఆమె మరో ఆసక్తికరమైన వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది.

తాజాగా సమంతకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు నటిగా, నిర్మాతగా డ్యుయెల్ రోల్ పోషించిన సమంత.. ఇప్పుడు మెగా ఫోన్ పట్టబోతుందట. ఈ వార్త ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. ఓ వైపు నటిగా, నిర్మాతగా సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు ఎంట్రప్రెన్యూర్‌గా సమంత అనేక రంగాల్లో రాణిస్తోంది. చాలా సంస్థల్లో పెట్టుబడులు పెట్టి కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. ఇంత బిజీగా ఉన్న ఆమె ఇప్పుడు దర్శకురాలిగా మారాలని నిర్ణయించుకోవడం ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఓ కథని సిద్ధం చేసుకుందని.. త్వరలోనే ఈ ప్రాజెక్టు సెట్స్ మీదికి వెళ్లనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తన సొంత బ్యానర్‌పై అందరూ కొత్త నటీనటులతో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారట. అంటే ఈ సినిమాకి నిర్మాత, డైరెక్టర్ సమంతనే అన్నమాట. అయితే ఈ వార్త నిజమా? కాదా? అన్నది తేలాల్సి ఉంది.

# హీరోగా మహేష్ బాబు అన్న కొడుకు..





ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో రాబోతున్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న రమేష్ బాబు కొడుకు జయకృష్ణ త్వరలో తెరంగేట్రం చేయనున్నాడు. 'Rx100' డైరెక్టర్ అజయ్ భూపతి చేతుల మీదుగా ఈ నట వారసుడు హీరోగా పరిచయం కాబోతున్నాడని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ, ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం వచ్చే నెలలో ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీని జయకృష్ణకు జోడీగా పరిశీలిస్తున్నారని అంటున్నారు. దాదాపు ఈ యంగ్ బ్యూటీనే హీరోయిన్ గా ఫైనలైజ్ చేసే అవకాశం ఉందని ఫిలిం సర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు. రాషా ఈ ఏడాది ప్రారంభంలో 'ఆజాద్' అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఇప్పుడు జయకృష్ణ డెబ్యూ మూవీతో టాలీవుడ్ లో అడుగుపెట్టనుందని తెలుస్తోంది.

ఒకప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణించిన రవీనా టాండన్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'రథ సారధి', 'బంగారు బుల్లోడు', 'ఆకాశ వీధిలో' 'పాండవులు పాండవులు తుమ్మెద' వంటి తెలుగు చిత్రాల్లో నటించారు. సెకండ్ ఇన్నింగ్స్ లో సపోర్టింగ్ రోల్స్ తో బిజీగా గడుపుతోంది. 'కేజీఎఫ్ 2' లాంటి చిత్రాల్లో కీలక పాత్రల్లో మెరిశారు. అయితే ఇప్పుడు తన కుమార్తె రాషా తడానీని హీరోయిన్ గా నిలబెట్టాలని రవీనా భావిస్తున్నారు. 'ఆజాద్' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, రాషాకి మంచి పేరు తెచ్చిపెట్టింది. రవీనా టాండన్ కూతురు తెలుగు డెబ్యూ గురించి గతేడాదే వార్తలు వచ్చాయి. నందమూరి మోక్షజ్ఞ, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబోలో అనౌన్స్ చేసిన చిత్రంలో రాషా తడానీని కథానాయికగా తీసుకోబోతున్నారని ప్రచారం జరిగింది. కానీ ఆ ప్రాజెక్ట్ ఇంతవరకూ పట్టాలెక్కలేదు. అసలు సినిమా ఉందో లేదో కూడా ఎవరికి తెలియడం లేదు. ఇంతలోనే అమ్మడు ఇప్పుడు ఘట్టమనేని వారసుడి సరసన హీరోయిన్ గా కనిపించనుందని అంటున్నారు. 'Rx100', 'మహాసముద్రం', 'మంగళవారం' లాంటి డిఫరెంట్ సినిమాలు తెరకెక్కించిన అజయ్ భూపతి.. జయకృష్ణ కోసం ఓ మంచి ఎమోషనల్ లవ్ స్టోరీని రెడీ చేశారట. ఒకరిద్దరు పెద్ద నిర్మాతలు కలిసి ఈ నట వారసుడిని లాంచ్ చేసే బాధ్యత తీసుకున్నారని టాక్. సెప్టెంబర్ నెలాఖరున, లేదా అక్టోబర్ లో ఈ సినిమా సెట్స్ పైకి రానుందని అంటున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్, మ్యూజిక్ సిటింగ్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో చూడాలి.

# 'రాగిణి'గా తమన్నా..



సినిమా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్న మిల్కీ బ్యూటీ తమన్నా, ఇప్పుడు మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్‌లో అడుగుపెట్టబోతుందట. బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన 'రాగిణి MMS ఫ్రాంచైజీ మూడో భాగంలో తమన్నా హీరోయిన్‌గా వస్తుందనే టాక్ ఫిలిం నగర్లో గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చలు జరిపిందని, ఇద్దరూ పాజిటివ్‌గా ఉన్నారని సమాచారం. సన్నీ లియోన్ చేసిన లి'రాగిణి MMS 2' లో బోల్డ్ రోల్ గుర్తుండేలా నిలిచింది. ఇప్పుడు తమన్నా కూడా కంఫర్ట్ జోన్లను బ్రేక్ చేసి బోల్డ్ రోల్‌కి సిద్ధమవుతుందని టాక్ వినిపిస్తోంది.

గతంలో ఇండియన్ సినిమాలంటే ఫ్యామిలీ సెంటిమెంట్, లవ్ స్టోరీలు వచ్చేవి. అప్పుడప్పుడు క్రైమ్ థ్రిల్లర్లు సందడి చేసేవి. అయితే మారుతున్న కాలంతో పాటు మన ఇండస్ట్రీ కూడా మారిపోయింది. హాలీవుడ్ రేంజులో యాక్షన్ థ్రిల్లర్లు, అడల్ట్ మూవీలు తెరకెక్కుతున్నాయి. పాతతరంలో పద్దతిగా చీరలు, లంగావోణీలు కట్టుకుని కనిపించే హీరోయిన్లు ఇప్పుడు స్కర్టు, బికినీలు వేసుకుని అందాలు ఆరబోస్తున్నారు. పాత సినిమాల్లో వ్యాంప్ పాత్రలు, ఐటెమ్ సాంగ్స్‌కి ప్రత్యేక తారలు ఉండేవారు. తెలుగులో అయితే జ్యోతిలక్ష్మి, జయమాలిని, సిల్క్‌స్మిత, అనురాధ, అల్ఫొన్సా లాంటి వారు ఉండేవారు. ఇప్పుడైతే హీరోయిన్లే ఐటెమ్ సాంగ్స్ చేసేస్తున్నారు. ఇక బాలీవుడ్‌లో అయితే వేరే చెప్పనక్కర్లేదు. సినిమాల్లో ఎక్స్‌పోజింగ్, మితిమీరిన శృంగార సన్నివేశాలు కనిపిస్తుంటాయి. ఆ కోవలోనే వచ్చిన చిత్రం 'రాగిణి MMS 2'. ఇందులో శృంగార తార సన్నీలియోన్ రెచ్చిపోయి నటించింది. కమర్షియల్‌గానూ విజయం సాధించిన ఈ మూవీ సన్నీలియోన్‌కి బాలీవుడ్‌లో మంచి బ్రేక్ ఇచ్చింది. అంతకుముందు వచ్చిన 'రాగిని ఎంఎంఎస్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈ మూవీని బాలాజీ మోషన్ పిక్చర్స్, ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై జయసింహ గుప్తా, సునీల్ మౌర్య ప్రదాన్ కలిసి నిర్మించారు. దీనికి భూషణ్ పటేల్ దర్శకత్వం వహించారు.

తాజాగా ఈ చిత్రానికి కొనసాగింపుగా 'రాగిణి ఎంఎంఎస్ 3'ని తెరెక్కించే పనిలో మేకర్స్ ఉన్నారట. ఈ మూవీలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా నటించనుందన్న వార్త హల్‌చల్ చేస్తోంది. రెండో భాగంగా సన్నీలియోన్ చూపించిన గ్లామరస్ అండ్ బోల్డ్ ప్రజెన్స్‌ని ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. మరి ఇప్పుడు మూడో భాగంలో నటించనున్న తమన్నా ఏ మేరకు ఆకట్టుకుంటుందోనని బాలీవుడ్ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. దీనిపై నిర్మాత ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చించిందని, ఇద్దరూ దీనిపై పాజిటివ్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి డీల్ క్లోజ్ అయ్యే అవకాశాలున్నాయని బీటౌన్‌లో టాక్ నడుస్తోంది.

# ఎన్టీఆర్‌తో కలిసి నటిస్తా





'బాణం' చిత్రంతో వెండితెరకు పరిచయమై విభిన్న చిత్రాలతో ఎంతో ప్రేక్షకుల్ని అలరిస్తూ వస్తున్నాడు నారా రోహిత్. సోలో, రౌడీ ఫెలో, అసుర, శంకర, అప్పట్లో ఒకడుండేవాడు, ప్రతినిధి, ఆటగాళ్లు, ప్రతినిధి 2, భైరవం.. తదితర చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ' సుందరకాండ 'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు వస్తున్నాడు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించాడు. నారా రోహిత్‌కు జంటగా శ్రీదేవి విజయ్‌కుమార్ నటిస్తోంది. ఆగస్టు 27న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో నారా రోహిత్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ జోరుమీదున్నారు. అనేక అంశాలపై తన అభిప్రాయాలు చెబుతూ కొద్దిరోజులు తెగ వైరల్ అవుతున్నారు. 'వార్ 2' కంటే 'కూలీ' మూవీయే బాగుంది. అందుకు 'వార్ 2' చూడొద్దని నా ఫ్రెండ్స్‌కి చెప్పాను' అని నారా రోహిత్ అన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజా దీనిపై ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ప్రశ్న ఎదురుకాగా ఆయన సమాధానమిచ్చారు. 'వార్ 2' కాంట్రవర్సీ నా దృష్టికి వచ్చింది. కానీ నేను ఆ ఆడియో వినలేదు. దాని గురించి స్పందించాలని కూడా అనుకోవడం లేదు. ఎన్టీఆర్‌తో నాకు మంచి స్నేహం ఉంది. మంచి కథ దొరికితే ఎన్టీఆర్‌తో కలిసి నటించేందుకు నేను సిద్ధమే' అని చెప్పుకొచ్చారు నారా రోహిత్. 'వార్ 2' వివాదంపై నారా రోహిత్ స్పందించడంతో ఈ వివాదం ఇక్కడితో ముగిసే అవకాశముంది. మూవీ గురించి మాట్లాడుతూ.. 'సుందరకాండ' మూవీ కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా. ఇందులో లవ్‌తో ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉంటాయి. అందరికీ కచ్చితంగా నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాల్ని పెదనాన్న చంద్రబాబునాయుడు, సోదరుడు లోకేష్ చూస్తూ ఉంటారు. ఈ చిత్రాన్ని కూడా వాళ్లకి చూపిస్తా. రాజకీయాల్లోకి తప్పకుండా వెళ్తాను. కానీ ఎప్పుడు వెళ్లాలి అన్నదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. టైమ్ వస్తే అన్నీ అవే జరిగిపోతాయి' అన్నారు నారా రోహిత్.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,